అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీంను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 219 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 19 గురువారం సెప్టెంబరు 2024 పేజీలు: 15 వెల: రూ. 6/-




బీసీ ముఖ్యమంత్రి నినాదం తీసుకున్న బీజేపీ.. బీసీ వర్గాల నేతను ఆకర్షించడం ద్వారా? వచ్చే ఎన్నికల నాటికి బీసీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు వేస్తోందని చెబుతున్నారు.వైసీపీ ఎంపీలతోపాటు కృష్ణయ్య బీజేపీలో చేరతారా? లేక సెపరేట్‌గా తెలంగాణ బీజేపీతో కలిసి అడుగులేస్తారా? అన్నది చూడాల్సి వుందంటున్నారు. ఆర్.కృష్ణయ్య రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. మొత్తానికి ఎంఆర్‌పీఎస్ నేత కృష్ణ మాదిగ, బీసీ నేత ఆర్.కృష్ణయ్య ద్వారా మిషన్ 2028 కంప్లీట్ చేయాలనే బీజేపీ వ్యూహమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది.

## 2028లో అధికారమే కమలం టార్గెట్

### బీసీ, ఎస్సీలకు దగ్గరయ్యేందుకు ప్లాన్

### కృష్ణా, కృష్ణయ్యలను నమ్ముకున్న బీజేపీ...

### తెరచాటు మంత్రాంగం నడుపుతున్న కమలనాథులు

### ఇద్దరు కీలక నేతల రాజకీయ అడుగులపై చర్చ

**హైదరాబాద్, సెప్టెంబర్ 18,** నాలుగున్నరేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రావడమే టార్గెట్‌గా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి? 2028 ఎన్నికల్లో విజయం సాధించడమే టార్గెట్‌గా పావులు దుపుతున్నారు కలమం పార్టీ అగ్రనేతలు. పక్కాప్లాన్ ప్రకారం పకడ్బందీ వ్యూహరచన చేస్తున్నారు. సామాజిక సమీకరణలతో పార్టీని బలోపేతం చేయాలని

మిగతా 2లో

## 'సాత్ వాదే పక్కే ఇరాదే'

### హర్యానా ప్రజలపై కాంగ్రెస్ వరాల జల్లు..

### కులగణన సహా ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టో రిలీజ్



హర్యానా అసెంబ్లీకి వచ్చే నెల ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రజలపై కాంగ్రెస్ వరాల జల్లు కురిపించింది. ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టోను రిలీజ్ చేసింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత సహా కులగణన చేపడతామని హామీ ఇచ్చింది. 'సాత్ వాదే పక్కే ఇరాదే' పేరుతో ఏడు గ్యారంటీలను కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటించారు.

2

## ముగ్గురు విద్యార్థులు మిస్సింగ్

### మైనారిటీ గురుకుల పాఠశాలలో కలకలం

### ఆందోళనలో తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది

### కేసు నమోదు...దర్యాప్తు చేపట్టిన పోలీసులు

2

నల్లగొండ జిల్లా దేవరకొండ మైనారిటీ గురుకుల పాఠశాలలో నిన్నటి నుంచి ముగ్గురు విద్యార్థులు కనిపించకుండా పోవడంతో పిల్లల తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది ఆందోళనలో చెందుతున్నారు.




## ఒకే దేశం.. ఒకే ఎన్నిక..

### కోవింద్ కమిటీ నివేదికకు కేంద్ర కేబినెట్ ఆమోదం

### పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టనున్న కేంద్రం..!

2



'ఒకే దేశం - ఒకే ఎన్నిక'పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం జమిలి ఎన్నికలకు పచ్చజెండా ఊపింది.

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా

## పరిశ్రమలకు చేయూత

### వచ్చే ఐదేళ్లలో ప్రతి జిల్లాకు ఒక పారిశ్రామిక పార్కు

### 62ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని ఆవిష్కరించిన సీఎం రేవంత్

2



## రేషన్ కార్డులకు లైన్ క్లియర్

### ఆశావహులకు సర్కార్ తీపి కబురు  అక్టోబర్ నుంచి దరఖాస్తుల స్వీకరణ

### 15 లక్షల కొత్త కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం

### 21న తుది నిర్ణయం వెల్లడించే అవకాశం



**వరంగల్, సెప్టెంబర్ 18,** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కుటుంబాల నుంచి వేరు పడిన వారు, పెళ్లిళ్లు చేసుకున్నవారు కొత్త రేషన్ కార్డుల కోసం ఆశగా చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు ఆశావాహులకు తెలంగాణ సర్కార్ తీపి కబురు చెప్పింది. అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని తాజాగా కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సోమవారం భేటీ అయిన కేబినెట్ సబ్ కమిటీ రేషన్ కార్డుల జారీపై కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయం తీసుకుంది. కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.అయితే కొత్త రేషన్ కార్డుల అర్హతపై సస్పెన్స్ కొనసాగుతోంది. కార్డుల జారీకి లబ్ధిదారుల ఆదాయ పరిమితి, అర్హతలపై నిబంధనలను పున:సమీక్షిస్తామని చెప్పడంతో ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. బియ్యం అవసరం లేని వారికి స్మార్ట్ హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పడంపైనా అనుమానాలున్నాయి. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు

మిగతా 2లో

## నవంబర్ 10లోగా బీసీ గణన పూర్తి చేయాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డెడ్‌లైన్ విధించారు. నవంబర్ 10వ తేదీలోగా బీసీ గణన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం బీఆర్ఎస్ బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ పేరుతో చేసిన మోసంపై పార్టీకి సంబంధించిన బీసీ నేతలతో చర్చించినట్లు తెలిపారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు చేయూత

హైదరాబాద్, సెప్టెంబర్ 18,
ప్రతి విద్యార్థికీ ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఎంఎస్ఎంఈ పాలసీ - 2024ని బుధవారం విడుదల చేశారు. 'చాలామంది విద్యార్థుల్లో డిగ్రీలు ఉన్నా పరిశ్రమలకు తగిన నైపుణ్యం ఉండడం లేదు. విద్యార్థుల్లో స్కిల్ అప్‌గ్రేడేషన్ చేయడానికి కృషి చేస్తున్నాం. నూతన విధానాలు రూపకల్పన చేయకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదు. పరిశ్రమలకు గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను చెల్లిస్తాం. కొవిడ్ వ్యాక్సిన్ తయారీలో కూడా తెలంగాణ ముందుంది. ఐటీ, ఫార్మా అభివృద్ధికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసింది. ప్రతి ఏడాది లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు. అందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నాం.' అని సీఎం పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఓూఓఇలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని రేవంత్ తెలిపారు. 'రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఓూఓఇ పాలసీ-2024ను ఆవిష్కరించాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేయడం అభినందనీయం. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలను తొలగించేందుకు మా ప్రభుత్వం వెనక్కు తగ్గదు. రాష్ట్రంలో 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి సంయుక్తంగా రూ.2400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇందులో శిక్షణ ఇవ్వనున్నాం. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామికవేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేయబోతున్నాం. ఓూఓఇలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఓూఓఇలకు మా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది.' అని పేర్కొన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు పీవీ నరసింహారావు చేసిన కృషిని మనం జ్ఞాపకం చేసుకోవాలని.. ప్రపంచంతో పోటీ పడేలా ఆయన ఆర్థిక విధానాలు తీసుకొచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. పీవీ ప్రధాని అయ్యాక సరళీకృత విధానాలు వచ్చాయని అన్నారు. 'విధానాల రూపకల్పనలు లేకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదు. యువతలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల పెంపు కోసం కృషి చేస్తున్నాం. యువతకు వ్యవసాయం, పరిశ్రమల్లో పెట్టుబడి పెట్టేందుకు తగిన చేయూతనిస్తాం. వ్యవసాయ రంగంలో యువత ఎదిగేలా ప్రోత్సహిస్తున్నాం. వ్యవసాయం అనేది దండగ కాదు.. పండగ అనేది మా ప్రభుత్వ నినాదం. రూ.18 వేల కోట్ల నిధులు విడుదల చేసి రైతుల రుణాలు తీర్చాం. తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరాకును తలపిస్తోంది. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు, ఆర్థిక సాయం అందిస్తాం. మూసీ నది వీక్షణకు పర్యాటకుల సంఖ్య పెరిగేలా అభివృద్ధి చేస్తాం. ప్రభుత్వ పాఠశాలలను ఎంతో మెరుగుపరుస్తున్నాం.' అని సీఎం వివరించారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 1994-2004 మధ్య చంద్రబాబు ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చారని, ఆ తర్వాత అధికారం చేపట్టిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి దానిని కొనసాగించారన్నారు. మంచిపనులు ఎవరు ప్రారంభించినా.. వాటిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. 1960లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐడీపీఎల్ వల్ల రాష్ట్రంలో ఫార్మా రంగం వృద్ధి చెందిందని సీఎం పేర్కొన్నారు. మాధాపూర్ లాంటి చిన్న గ్రామం కూడా ఈ రోజున ప్రపంచానికి డెస్టినేషన్ గా మారిందని తెలిపారు. పీవీ నరసింహారావు ఓపెన్ ఎకానమీకి శ్రీకారం చుట్టారని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇప్పుడు పారిశ్రామిక వేత్తలకు తెలంగాణ వడ్డించిన విస్తరిలా ఉందన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం వేగంగా అడుగులు వేస్తున్నామని, పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్ నిరంతరాయంగా అందిస్తున్నామని తెలిపారు. మూసీని కూడా ప్రపంచ పర్యాటకులు వచ్చి చూసేలా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే అమెరికా, సౌత్ కొరియా వంటి దేశాల నుంచి సంస్థలు పెట్టుబడి

## మిషన్ 2028 ?

భావిస్తున్న కమలనాథులు? తెరచాటుగా మంత్రాంగం నడుపుతూ ప్రత్యర్థులను దెబ్బతీయాలని వ్యూహం రచిస్తున్నట్లు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల గెలిచిన బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకుని 56 చోట్ల ప్రభావం చూపింది. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రెండు రెట్ల బలం పుంజుకుని అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగరేయాలని భావిస్తోంది. ఇందుకోసం బీసీలు, ఎస్సీలకు దగ్గరవ్వాలని పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ? లోక్‌సభ ఎన్నికల నాటికి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన విధానం తీసుకుని ఎంఆర్‌పీఎస్ మద్దతు పొందింది. దీంతో మెజార్టీ నియోజకవర్గాల్లో బీజేపీకి మేలు జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణను బీజేపీలో చేర్చుకోవాలనేది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్న మంద కృష్ణమాదిగ బీజేపీలోకి వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. తాను రాజకీయ పార్టీలకు దూరమని మంద కృష్ణమాదిగ చెబుతున్నా, ఆయనను ఎలాగైనా ఒప్పించాలనేది కమలనాథుల ఆలోచనగా కనిపిస్తోందంటున్నారు. ఇక ఇదే సమయంలో బీసీ నేత ఆర్.కృష్ణయ్యపైనా బీజేపీ ఫోకస్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీ నుంచి వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న ఆర్.కృష్ణయ్య? ఆ పార్టీని వీడతారని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి 11 మంది ఎంపీలు ఉండగా, ఇప్పటికే ఇద్దరు రాజీనామా చేశారు. ఇక మిగిలిన వారిలో ఎక్కువ మంది బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆర్.కృష్ణయ్యను తెలంగాణ బీజేపీ అక్కున చేర్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. బీసీ సంఘాల నేతగా కృష్ణయ్యకు తెలంగాణలో గుర్తింపు ఉంది. గతంలో ఎల్‌బీ నగర్ శాసనసభ్యుడిగానూ ఆయన పనిచేశారు. ఇప్పటికే బీసీ ముఖ్యమంత్రి నినాదం తీసుకున్న బీజేపీ.. బీసీ వర్గాల నేతను ఆకర్షించడం ద్వారా? వచ్చే ఎన్నికల నాటికి బీసీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు వేస్తోందని చెబుతున్నారు. వైసీపీ ఎంపీలతోపాటు కృష్ణయ్య బీజేపీలో చేరతారా? లేక సెపరేట్‌గా తెలంగాణ బీజేపీతో కలిసి అడుగులేస్తారా? అన్నది చూడాల్సి వుందంటున్నారు. వైసీపీ ఎంపీల పార్టీ ఫిరాయింపులపై ఒకరిద్దరు ఖండించినా, ఆర్.కృష్ణయ్య మాత్రం ఇప్పటివరకు తన స్పందన తెలియజేయలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్.కృష్ణయ్య రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. మొత్తానికి ఎంఆర్‌పీఎస్ నేత కృష్ణ మాదిగ, బీసీ నేత ఆర్.కృష్ణయ్య ద్వారా మిషన్ 2028 కంప్లీట్ చేయాలనే బీజేపీ వ్యూహమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. తెలంగాణలో బీసీ జనాభా ఎక్కువ.. అదే సమయంలో ఎస్సీల్లో మాదిగల ఓట్లు అధికం.. దీంతో ఈ రెండు వర్గాలు తమతో కలిసి నడిస్తే అధికారం కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కానదేది కమలనాథుల వ్యూహం. అనుకున్న విధంగా అంతా పక్కాగా జరుగుతుందా? లేదా? అనేదే ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం? ఇప్పటికే తన రాజకీయ ప్రవేశంపై మంద కృష్ణమాదిగ స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఆర్.కృష్ణయ్య స్పందన ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది.

## రేషన్‌కార్డులకు లైన్ క్లియర్

వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షల్లోపు, పట్టణాల్లో రూ.2లక్షల్లోపు ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అలాగే 3.5 ఎకరాలలోపు తడి, 7.5 ఎకరాలలోపు మెట్ట భూమి ఉన్నవారికి మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిసింది. అయితే ఏపీ, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్‌లో ఆదాయ పరిమితులు పరిశీలించామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. రాష్ట్రంలోనూ పరిమితి పెంచాలా? తగ్గించాలా? ప్రస్తుత నిబంధనలే కొనసాగించాలా? అనేదానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 21న ఈ అంశంపై తుది నిర్ణయం రానుంది. ప్రస్తుతం తెలంగాణలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈసారి కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు విడివిడిగా అందిస్తామని మంత్రుల సబ్ కమిటీ వెల్లడించింది. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు అందిస్తామన్నారు. కొత్త రేషన్‌కార్డుల జారీపై తుది ప్రక్రియ నెలాఖరులోగా పూర్తి చేయనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 21వ తేదీన మరోసారి కేబినెట్ సబ్ కమిటీ సమావేశం కానుండగా.. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. అక్టోబర్‌లో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిచనున్నారు.

## 'సాత్ వాదే పక్కే ఇరాదే'

**హర్యానా:** హర్యానా అసెంబ్లీకి వచ్చే నెల ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రజలపై కాంగ్రెస్ వరాల జల్లు కురిపించింది. ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టోను రిలీజ్ చేసింది. కనీస మద్దతు ధరకు చట్టబద్దత సహా కులగణన చేపడతామని హామీ ఇచ్చింది. 'సాత్ వాదే పక్కే ఇరాదే' పేరుతో ఏడు గ్యారంటీలను కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. మహిళా సాధికారత కింద 18 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.2 వేలతో పాటు రూ.500కే గ్యాస్ సిలిండర్లను ఇస్తామని ప్రకటించింది. అదేవిధంగా వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు నెలకు రూ.6 వేలు పింఛన్ ఇస్తామని తెలిపింది. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్య చికిత్సను అందిస్తామని హామీ ఇచ్చింది. క్రిమీలేయర్‌ను ప్రస్తుతమున్న రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని తెలిపింది. పేదలకు ఒక్కో కుటుంబానికి 100 చదరపు గజాల స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.3.5 లక్షలు ఇస్తామని ప్రకటించింది. కుల గణన కూడా నిర్వహిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో వెల్లడించింది. ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో హర్యానా కాంగ్రెస్ చీఫ్ ఉదయ్ భాను, మాజీ ముఖ్యమంత్రి భూపీందర్ సింగ్ హుడా తదితరలు పాల్గొన్నారు. కాగా, 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. అదే నెల 8వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు.

# నవంబర్ 10లోగా బీసీ గణన పూర్తి చేయాలి..

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డెడ్‌లైన్ విధించారు. నవంబర్ 10వ తేదీలోగా బీసీ గణన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం బీఆర్ఎస్ బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ పేరుతో చేసిన మోసంపై పార్టీకి సంబంధించిన బీసీ నేతలతో చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అమలు జరిగే వరకు కాంగ్రెస్ సర్కారును నిలదీస్తామని స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. వెంటనే సమగ్ర కులగణన ప్రారంభించి.. నవంబర్ 10వ తేదీలోగా పూర్తి చేయకుంటే బీసీల తరఫున ఎలా ముందుకువెళ్తామన్నదానిపై కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అవసరమైతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామన్నారు. బీసీలకు రూ.లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి రూ.8వేలకోట్లు మాత్రమే బడ్జెట్‌లో పెట్టారని విమర్శించారు.

బీసీ సబ్‌ప్లాన్ తీసుకురావాలన్నారు. రూ.25వేల నుంచి రూ.35వేలకోట్లు పెట్టాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీల వాటా పెంచాలన్నారు. ఎంబీసీలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామన్నారని.. హామీ ఇచ్చిన మేరకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేబినెట్‌లో ఇద్దరు మాత్రమే బీసీ మంత్రులు ఉన్నారన్నారు. నేతన్నలు సంక్షోభంలో ఉన్నారని.. చేపపిల్లల పంపిణీ ఆపేసి గంగపుత్రుల పొట్టగొడుతున్నదని ధ్వజమెత్తారు. బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. బీసీ డిక్లరేషన్‌లోనే దాదాపు దాదాపు 70 హామీలు ఉన్నాయని.. బీసీల కోసం బీఆర్ఎస్ కదిలిందన్నారు. రాష్ట్రంలోని బలహీన వర్గాలకు పెద్దదిక్కుగా బీఆర్ఎస్ ఉంటుందన్నారు. జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల కోసం దేశంలోని అన్ని ప్రభుత్వాలను రద్దు చేస్తారా? బీఆర్ఎస్ నేత ప్రశ్నించారు. ఈ జమిలీ ఎన్నికలపై పార్టీ నేతలమంతా కూర్చొని చర్చించి నిర్ణయిస్తామన్నారు.

## ముగ్గురు విద్యార్థులు మిస్సింగ్

నల్లగొండ : రాష్ట్రంలోని గరుకుల పాఠశాలల్లో రోజురోజుకు సమస్యలు పెరిగిపోతూనే ఉన్నాయి. మొన్న గురుకుల ప్రాంగణంలో పాముకాటుకు గురై ఓ విద్యార్థి మృతి చెందాడు. నిన్నటికి నిన్న పురుగుల అన్నం, నీళ్ల చారు పెడుతున్నారని తుమ్మడం గురుకుల పాఠశాల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. కొద్ది రోజులుగా ఏదో ఒక చోట విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా నల్లగొండ జిల్లా దేవరకొండ మైనారిటీ గురుకుల పాఠశాలలో ముగ్గురు విద్యార్థుల మిస్సింగ్అవ్వడం కలకలం రేపుతున్నది. నిన్నటి నుంచి ముగ్గురు విద్యార్థులు కనిపించకుండా పోవడంతో పిల్లల తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది ఆందోళనలో చెందుతున్నారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# మాల మంత్రిలేని ఉత్తమ్ కమిటిని ఉపసంహరించుకోవాలి

**మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం**

**మొండిగా వ్యవహరిస్తే సిఎం రేవంత్ రెడ్డి కి మాజీ సీఎం చంద్రబాబు గతి పడుతుంది**

**న్యాయమూర్తి తో కమిషన్ వేయాలి**

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజ్**



అక్షర విజేత,నారాయణఖేడ్ : తెలంగాణలో మాదిగల కంటే మాల, మాల ఉప కులాల జనాభా ఎక్కువ ఉన్నదని,మొండిగా వ్యవహరిస్తే రేవంత్ రెడ్డికి చంద్రబాబు గతే పడుతుందని,ఎస్సీ , ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేస్తోందన్నారు. వర్గీకరణ అమలు కోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేయడాన్ని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తోంది. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటి వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని సమితి భావిస్తోంది. ఇది ఏకపక్షంగా ఉన్న ఈ మంత్రుల కమిటితో తెలంగాణ లో మాల, మాల ఉప కులాలకు ఏమాత్రం న్యాయం జరగదు. ఏ ఒక్క మాల మంత్రి లేకుండా కమిటిని ఎలా నియస్తారని ప్రశ్నిస్తున్నాము. మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగింది. మంత్రుల కమిటీలో మాల మంత్రి ఎందుకు లేరని ప్రశ్నిస్తున్నాము.

ఏకంగా మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగితే.ఇక ఈ కమిటీ మాల సమాజానికి ఎలా న్యాయం చేస్తుందనీ ,అసలు మాల మంత్రి భాగస్వామ్యం లేని ఈ కమిటిని మేము స్వాగతించడం లేదన్నారు .ఒక రెడ్డి, ఒక మాదిగ, ఒక ఎస్టీ, ఒక బిసి, ఒక బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు ఉన్నారనీ ,కాని మాల సామాజిక వర్గం నుంచి మంత్రి కమిటీలో ఎందుకు లేరని ప్రశ్నిస్తున్నాము. ఇది మాలలకు జరిగిన అన్యాయం కాదా? కాబట్టి ఈ మంత్రుల కమిటీని స్వాగతించే ప్రసక్తే లేదు. వర్గీకరణ కోసం ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టి, దగ్గరుండి కథ నడిపించిన దామోదర్ రాజనర్సింహ కమిటీలో ఉండగా మాలలకు ఎలా న్యాయం జరుగుతుంది. అసలు ప్రభుత్వం ఏకపక్షంగా వర్గీకరణ అమలు చేయాలనుకున్నప్పుడు మంత్రుల కమిటీ ఎందుకు? ఇదంతా మాలలను, మాల ఉప కులాలను మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. కాబట్టి ఈ కమిటి స్థానంలో న్యాయమూర్తి తో కమిషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ లో మాదిగల జనాభా కంటే మాల , మాల ఉప కులాల జనాభా ఎక్కువగా ఉంది. కాబట్టి ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటితో మాలలకు అన్యాయం జరుగుతుంది.

కాబట్టి ఈ మంత్రుల కమిటీని రద్దు చేసి సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల జనాభా లెక్కలు సేకరించాలి.

రేవంత్ రెడ్డి గారు ఇలాగే మొండిగా నిర్ణయాలు తీసుకుంటే గతంలో చంద్రబాబు కు పట్టిన గతి తెలంగాణ కాంగ్రెస్ కు పడుతుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దీనబాందవ్, నియోజకవర్గ నాయకులు మ్యాతరి కరుణాకర్, మండల ఉపాధ్యక్షులు పరిపూర్ణం, మండల ముఖ్య సలహాదారులు బహుజన ప్రసాద్, సటికే రాజు, దాసరి దుర్గయ్య, పెంద గోపాల్, చెట్టయ్య, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాలతో వణుకుతున్న గ్రామాలు



అక్షర విజేత, ఏర్గట్ల : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో వైరల్ జ్వరాలకు చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా ప్రజలు మంచం బారిన పడుతున్నారు. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, జ్వరాల బారినపడి రోజుల తరపడి మంచంపడుతున్నారు. చికెన్ గున్యా జ్వరం వచ్చి ఒళ్ళునొప్పులు, కీళ్ల నొప్పులు, కీళ్ల వాపుతో బాదపడుతున్నారు. మరికొందరు రక్తకణాలు తగ్గి జ్వరం నొప్పులతో నీరసపడుతున్నారు. ఒక్కో ఇంటిలో ఇంటిల్లిపాది జ్వరాలతో వణుకుతున్నారు. ప్రయివేటు ఆసుపత్రులు జ్వరపీడితులతో కిక్కిరిసి పోతున్నాయి. చికిత్స తీసుకున్నప్పటికీ కొందరికి రోజుల తరపడి ఇన్ఫెక్షన్ బారినపడి ముక్కుతూ, మూలుగుతూ దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. నిరుపేద ప్రజలు వేలకువేలుపెట్టి చికిత్స తీసుకునే స్థోమత లేక జ్వరాలతో బాధపడుతూ సరైన వైద్యం అందక వ్యాధి నిర్ధారణ లేక పి.హెచ్.సీ లలో ఇచ్చే మాత్రలతో, గ్రామీణ వైద్యుల చికిత్సతో నెట్టుకొస్తున్నారు. తక్షణమే అధికారులు గ్రామాలలో ఫీవర్ సర్వేచేసి సరైన వ్యాధి నిర్ధారణ చేసి ప్రజలను రోగ విముక్తులను చేయాలని కోరుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది ప్రజలను ఈ సీజనల్ వ్యాధులకు కారణమయ్యే దోమలను నివారించేందుకు దోమల మందు పిచికారి, పరిసరాల పరిశుభ్రత చేపట్టి ప్రజలకు వ్యక్తిగత పరిశు భ్రత, అంటువ్యాధులు, జ్వరాలపట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇటు ఆరోగ్యం బాగోలేక, అటు ఆసుపత్రులలో వేలకు వేలు బిల్లులు కట్టలేక పేద, మధ్య తరగతి ప్రజలు సతమతమవుతున్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు వెంటనే స్పందించి ఆదుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బాబోయ్ కోతులు - బెంబేలెత్తుతున్న ప్రజలు





అక్షర విజేత ఏర్గట్ల : ఏర్గట్ల మండలంలోని గ్రామాలలో సమూహాలుగా సంచరిస్తూ వానరాలు దాడి చేసిప్రజలను భయకంపితులను చేస్తున్నాయి. ఇంట్లోగల ఆహారపదార్థాలను ఎత్తుకెళ్తూ అడ్డొస్తే మీదపడి కరుస్తున్నాయి. గడిచిన వారంలోనే పదుల సంఖ్యల ప్రజలు కోతులబారినపడి గాయపడ్డరంటే అతిశయోక్తి కాదు. ఇంట్లోని ఆహార పదార్థాలే కాకుండా చిన్న పిల్లలు, పెద్దలు కిరాణా షాపుల్లో కొనుకుని వస్తున్న నిత్యవసర సరుకులను కూడా చేతుల్లోంచి లాక్కెళ్ళిపోతున్నాయి. అడ్డుకుంటే మీదపడి కరుస్తూ భయాందోళన గురి చేస్తున్నయి. గ్రామాల్లోనే కాకుండా పంటచేలలో కూడా మొక్కజొన్న తదితర పంటలను నాశనం చేస్తున్నయి. పంట నష్టంతో రైతులకు తీరని ఆవేదన కలిగిస్తున్నయి. గ్రామ శునకాలకు సహితం భయపడకుండా వాటిపైకి గింకరిస్తూ వెంటపడుతుంటే వానరలాస్వైర విహారం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలని, అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అన్నదాతలకు సన్మానం

అక్షర విజేత, నందపేట్ : నందిపేట్ మండలంలో గల రాజునగర్ లో శ్రీ రాజ యూత్ ఆధ్వర్యంలో గణనాథుడి వద్ద అన్న ప్రసాదానికి సహకరించిన సభ్యులకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు (మాజీ వార్డ్ మెంబర్) గంధం సాయిలు, శేఖర్ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నిజాయితీ చాటుకున్న ఖేడ్ కండక్టర్



అక్షర విజేత,నారాయణఖేడ్ : కండక్టర్ పిట్ల రవీందర్ 214084 సర్వీస్ నెంబర్ సర్వీస్ ఇన్కమింగ్ లో ఇద్దరు లేడీ ప్యాసింజర్స్ పర్సు పోగొట్టుకున్నారు. దాన్ని ఇన్కమింగ్ లో గమనించిన కండక్టర్ రవీందర్ డిపో సెక్యూరిటీ అధికారుల సమక్షంలో తీసి పరిశీలించగా దాంట్లో సెల్ ఫోను 1150 రూపాయలు నగదు ఉన్నది వాళ్ల ఫోన్ నుండి వాళ్ళ కాంటాక్ట్ లో వాళ్ళ కుమారుని యొక్క నెంబర్ కి ఫోన్ చేసి విషయం తెలియజేసి వాళ్లకు డిపో అధికారుల సమక్షంలో ఫోను , 1150 రూపాయలు డిపో ఎస్ టి ఐ నందు లాల్ సమక్షంలో అప్పగించడం జరిగింది. దీనిలో డిపో సిఐ ఎస్ టి ఐ డ్రైవర్ బీరయ్య , కంట్రోలర్ వెంకటేశం కండక్టర్లు జోగయ్య , దశరథ్ ,శేఖయ్య డ్రైవర్ ,అశోక్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప

**విశ్వకర్మ ఆలయంలో అన్నదానం ఎన్ అర్ ఐ గుఱ్ఱపు మచందర్**

అక్షర విజేత,నారాయణఖేడ్ : అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదనీ విశ్వకర్మ ఆలయంలో బుధవారం



అన్నదానం నిర్వహించామని ఎన్ అర్ ఐ గుఱ్ఱపు మచందర్ తెలిపారు. నాగలిగిద్ద మండలంలో విశ్వకర్మ ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా పాల్గొని పూజ కార్యక్రమం పాల్గొనీ దేవుని దర్శించుకున్నారు . ఈ %ఎ% ఈ కార్యక్రమంలో గుర్రపు మచ్చేందర్ ఫౌండేషన్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఆత్మకమిటి డైరెక్టర్ అనుముల మారుతి , నాగల్ గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,రుద్రారం తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, క్రిష్టపూర్ తాగా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, ఖేడ్ తాజా మాజీ వైస్ మార్కెట్ కమిటి చైర్మన్ భాషీద్, హర్షవర్ధన్ రెడ్డి, గీత పారిశ్రామిక సంఘం తాలూకా డైరెక్టర్ శంకర్ గౌడ్,పండరి ముదిరాజ్, శ్రీకాంత్, పరుశురాం రెడ్డి, షెల్గిరా జిఎంఆర్ సంస్థ ప్రతినిధి జగతి రాజు ముదిరాజ్ , నాగల్గిద్ద తాజా మాజీ సర్పంచ్ నాగ్శెట్టి , గ్రామస్తులు గుర్రపు మంచేందర్ ని శాలువాతో సన్మానించారు.

# డీజే సౌండ్ కి గుండె పోటుతో వ్యక్తి మృతి

అక్షర విజేత, నందిపేట్ : మాక్లూర్ మండలంలోని మాణిక్ భాండార్ గ్రామంలో మంగళవారం రాత్రి గణపతి శోభయాత్రలో విషాదం చోటుచేసుకుంది ముత్యాంపల్లి గ్రామానికి చెందిన మధు (28)గణపతి ఊరేగింపునకు ఉపయోగించిన ట్రాక్టర్ కు డ్రైవర్ గా వెళ్లి తిరిగి రాని లోకాలకు వెళ్ళాడు. నిమజ్జనంలో భాగంగా డీజే పెట్టగా దాని ద్వారా వచ్చిన అతి ధ్వని వల్ల గుండెపోటుతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతుదేహాని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాదు హాస్పిటల్ కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పీసీసీ సభ్యులు కె శ్రీనివాస్

**అక్షర విజేత,నారాయణఖేడ్ :** పెద్ద శంకరంపేట్ మండల్ కమలపూర్ గ్రామానికి చెందిన ఏరుకల ఎల్లయ్య కొద్దీ రోజుల క్రితం ఆక్సిడెంట్ జరిగి మరణించిన విషయం



తెలుసుకొని ఈరోజు వారి ఇంటికి పీసీసీ సభ్యులు కె శ్రీనివాస్ వెళ్లి వారి కుమారుడు పోచయ్య గారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించరు
వారితో శంకరంపేట్ టౌన్ అధ్యక్షుడు గంగారెడ్డి,మాజీ ఆత్మ డైరెక్టర్ సత్యం,జహంగీర్ దస్తగిరి, సంగమేశ్వర, పోచయ్య తదితరులు ఉన్నారు.

## శోభాయాత్రకు బయలుదేరిన వినాయకుడు

### చారకొండ వీర హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో



**అక్షరవిజేత,చారకొండ:** చారకొండ మండలం లోని గ్రామాలలో గణనాథులు నిమజ్జనానికి బయలుదేరారు. బుధవారం చారకొండ హనుమాన్ యూత్ ఆధ్వర్యలో గణనాథుడు శోభాయాత్రకు బయలుదేరారు. హనుమాన్ యూత్ నాయకులు హనుమాన్ డ్రెస్ కోడ్ లో ప్రత్యేకంగా కనిపించారు. ఆటపాటలతో,భజన కీర్తనలతో అంగరంగ వైభవంగా నిమజ్జనానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు చండీశ్వర్ వీర హనుమాన్ నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనోత్సవం నిర్వహించిన పద్మశాలిలు



**అక్షర విజేత, మోర్తాడ్ :** మోర్తాడ్ గ్రామంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు వినాయకుని ప్రతిష్టించి 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, సాయంత్రం భక్తి భజనలు చేస్తూ భక్తులను అలరింపజేశారు. అదేవిధంగా పద్మశాలి తక్కురివాడ మధ్యలో గల హనుమాన్ ఆలయంలో మందిరంలో నిర్వహించిన గణేష్ ప్రతిష్టించి ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేస్తూ ఉదయం సాయంత్రం భజనలు కీర్తనలు చేస్తూ, అన్నదానాలు సైతం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం గణేష్ నిమజ్జనం సందర్భంగా మహిళలు తెలంగాణ కోలాటాలతో, భజనలు కీర్తనలు, చేస్తూ ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం గావింపజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు, హనుమాన్ మందిర ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, భజన పరులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పలికిన నందీశ్వర యూత్ అసోసియేషన్ లడ్డూ వేలం

**అక్షర విజేత, మోర్తాడ్ :** భీంగల్ పట్టణ కేంద్రంలోని నందిగల్లీలో గల నందీశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధుడి నిమజ్జనం సందర్భంగా మంగళవారం రాత్రి లడ్డు వేలం పాట నిర్వహించారు. లడ్డు వేలం పాట పోటాపోటీగా నిర్వహించారు. చివరికి పట్టణానికి చెందిన మూత నర్సయ్య అనే వ్యక్తి రూ. 1,00,500 లకు పాట పడి లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నందీశ్వర యూత్ అధ్యక్షుడు మూత అశోక్, వేలం లడ్డు దక్కించుకున్న మూత. నర్సయ్యని శాలువతో సన్మానించారు. బుధవారం డబ్బు, చప్పులతో, మేళతాళాలతో, డీజే సాంగ్స్ లతో రామన్న కుంట చెరువులో గణనాథుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో చెక్కల బాలకిషన్, పిల్లోల ప్రసాద్, ఓం సాయి, గంగస్వామి, దుర్గాప్రసాద్, సాయి, బాలు, అడపా రఘు, తోట సతీష్, కాపు కుమ్మరి హరీష్, వంశీ, నరేష్, మహేష్, నవీన్ నందీశ్వర యూత్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలి

**అక్కడ విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలో గల చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని బుధవారం ఆకస్మికంగా విచ్చేసి సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తనిఖీ చేసి, పీ.హెచ్.సి లో జరుగుతున్న సేవలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, అదేవిధంగా జ్వరం ఉన్నటువంటి ఏరియాలలో తక్షణమే ఆరోగ్య క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీల, అమ్మఒడి కార్యక్రమంలలో లక్ష్యాలను సాధించాలని జిల్లా వైద్యాధికారి తెలియజేశారు. ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాలు జరిగేల, ఆశ వర్కర్లు, ఏఎన్ఎమ్స్, తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేటట్లు చూడాలని, ప్రతి ఒకరు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆమె తెలియజేశారు. విధి నిర్వహణలో అలసత్వం ఉండకూడదని, అలసత్వం వహిస్తే, శాఖ పరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. జ్వరమున్న ప్రతికేసుకు రక్త పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి గురువారం వృద్ధులకు వైద్య శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి శు క్రవారం నాడు ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అప్పుడే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మొదలగు వ్యాధులు అరికట్టవచ్చునని జిల్లా వైద్యాధికారి ఆదేశించారు. పీ.హెచ్.సి లో ప్రతివారం సిబ్బందితో, సమీక్ష



సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ కాన్పులను ప్రభుత్వ ఆస్పత్రుల్లో అధిక సంఖ్యలో జరిగేలా కృషి చేయాలన్నారు. వెల్నెస్ సెంటర్లు కూడా ప్రతిదినం అందుబాటులో ఉండాలని, వైద్యులు, వైద్య సిబ్బంది, సమయపాలన పాటించాలని, లేనియెడల తీవ్రంగా పరిగణించవలసి వస్తుందని తెలిపారు. పి.హెచ్.సి లో గల నివేదికను చౌటుపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారిని డాక్టర్ సుప్రియ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పూర్తిస్థాయి వివరాలు వివరించారు. జిల్లా వైద్యాధికారిని వెంట ఆర్మూర్ వైద్యాధికారి రమేష్, డివిజన్ మలేరియా నియంత్రణ అధికారి సాయి, పీ.హెచ్.సి.ఈఓ సత్యనారాయణ, ఎల్.టి పవన్, ఫార్మసిస్ట్ అరుణ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంపై వంటల పోటీలు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో గల ఐ.సి.డి.ఎస్ కార్యాలయంలో పోషణ మాసం-2024 సంవత్సరంలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలకు వంటల పోటీలను నిర్వహించారు. ఈ వంటల పోటీలో ఆయా అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు పోషక ఆహారాలు వంటలు చేసి, వాటిని చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అందజేశారు. పోషక ఆహారం పట్ల కలిగే ప్రయోజనాలపై అంగన్వాడి కార్యకర్తలు వివరించారు. పోషకఆహారం వంటలు చేసిన అంగన్వాడి కార్యకర్తలకు బహుమతి ప్రధానం భీంగల్ ప్రాజెక్టు అధికారిని సిడిపిఓ స్వర్ణలత, ఏసిడిపిఓ జ్ఞానేశ్వరి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ వివిధ మండలాల సూపర్వైజర్లు మంజుల, సవిత, నాగలక్ష్మి, గంగాంస, సరస్వతి, శారద, పోషక అభియాన్ సమన్వయ కర్తలు, ఎన్.రాంబాబు, ప్రశాంత్, అంగన్వాడి కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ పట్టణంలో గణేష్ నిమజ్జనం ఉత్సవలలో, పట్టణంలోని వినాయక మండప కమిటీలు డీజేలతో, డోలక్ డక్కిలతో డపు, చప్పులతో, కోలాటాలతో, నృత్యాలతో మహిళలు, పిల్లలు, పురుషులు ఘనంగా నిర్వహించారు. గత 11 రోజులు పూజలు అందుకున్న గణనాథుడు గణపతి బొప్పా మోరియా, తులస మోలుసా నౌకరియా అంటూ భక్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిమజ్జనం సందర్భంగా గణనాథునికి పండితుల మంత్రస్పరణలతో ప్రత్యేక పూజలు చేసి ప్రత్యేక వాహనాలపై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అన్న సత్రాలతో ప్రసాదాలు, ప్రసాదాల పంపిణీలతో పట్టణము మొత్తం గణనాథుని ఊరేగింపు మారుమోగింది. మహిళలు, పిల్లలు, పెద్దలు



యువకులు, నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భారీ గణపతులు ఉండటంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# జాతీయ లోక్ అదాలత్ పూరష్కరించుకొని పోలీసులతో సమ్మన్వయ సమావేశం

**అక్షర విజేత గజ్వేల్ :** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 28 తేదీన గజ్వేల్ కోర్టు ఆవరణలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మండల సేవాధికార సంస్థ ఛైర్మన్ సౌమ్య, ఆడిషనల్ సివిల్ జెడ్జ్ బి.ప్రయాంక పేర్కొన్నారు. పోలీస్ వారితో సమన్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్తానం సుప్రీం కోర్టు పిలుపుమేరకు జాతీయ లోక్ అదాలత్ లో రాజిపడదగ్గ కేసుల పరిష్కారం ద్వారా సత్వర మరియు సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదికని వారు అభివర్ణించారు.కావున కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోనేందుకు పోలీస్ విభాగము సంబందిత అధికారులు కృషిచేసి ఎక్కువ మందికీ న్యాయం చేసేందుకు ముందుకు రావాలన్నారుఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రసిక్యూటర్



శంకర్ పోలీస్ సిబంది మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహా చారి కోర్ట్ సిబంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలు కూడా ప్రాధాన్యం

**విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి ' పల్లెపొంగు రాజశేఖర్ (శ్రీ భవాని జనరిక్ మెడికల్ అధినేత)–**

**చదువుతోపాటు క్రీడలు కూడా ప్రాధాన్యం, తాసిల్దార్ సునీత ఎలిజిబెత్**

**అక్షర విజేత ముదిగొండ:–** మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బాణాపురం గ్రామంలో జరుగుతున్నటువంటి మండల స్థాయి క్రీడా పోటీలకు వెళ్తున్న విద్యార్థులకు కావలసిన జర్సీలను మండల తహశీల్దార్ సునిత మరియు ఆ గ్రామ పూర్వ విద్యార్థి అయినటువంటి పల్లెపొంగు రాజశేఖర్ తన జీవిత గురువు అయిన గ్రామ పెద్దలు డాక్టర్ పల్లెపొంగు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా తన కర్తవ్యం గా భావించి సేవా బావ దృక్పథంతో విద్యార్థులకు జర్సీలను అందించడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముదిగొండ మండల తహసిల్దార్ సునిత ఎల్జిబెత్.. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ప్రాధాన్యమని భవిష్యత్తులో మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడలలో పాల్గొని మంచి నైపుణ్యాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ఉపదేశించడమైనది. ఇదే పాఠశాలలో చదివి మళ్ళీ అదే పాఠశాల విద్యార్థులకు సేవా దృక్పథంతో జెర్సీలను అందజేసిన రాజశేఖర్ ని అభినందించి మండలంలోని ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి సేవా దృక్పథంతో ప్రభుత్వ పాఠశాలలకి అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు ఇన్చార్జి హెడ్ మాస్టర్ వజీర్ పాషా, ధన్ రాజ్,వెంకటేశ్వర్లు,కవిత, పరశురామ్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ కిషన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరట్ల పద్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం.

**హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తాం.**

**రాష్ట్రంలో ఏ పార్టీ కార్యాలయానికి అనుమతి లేదు.**

**రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది.**

**నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.**

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూల్చి వేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని అంటూనే హై కోర్టు ఇచ్చిన తీర్పు పై అవసరమైతే సుప్రీం కోర్టుకు అప్పీలు కు వెళ్తామని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. నిర్మాణ అనుమతులు లేని కారణంగా నల్లగొండ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూల్చి వేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన బుధవారం స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ కార్యాలయానికి అనుమతి లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యాలయాన్ని కూల్చి వేస్తుంటే చూస్తూ ఊరుకోమని, అవసరమైతే సుప్రీం కోర్టు కు అప్పీలు కు వెళ్తామని అన్నారు. కూల్చడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చడం కాదు నిలబెట్టడం నేర్చుకోవాలని ఆయనీ సందర్భంగా హితవు పలికారు.





# 68వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

**ఎంఈఓ శంకర్ నాయక్, నోడల్ అధికారి ఝాన్సీ రాణి**

**మాజీ జెడ్పిటిసి గుండె వెంకట్ గౌడ్**

**అక్షరవిజేత,చారకొండ:** 68వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎంఈఓ శంకర్ నాయక్ ప్రారంభించారు.ఈ క్రీడా ఉత్సవాలలో బాల బాలికల జట్టు ఎంపిక చేయడం జరిగింది.ఎంపికైన బాలబాలికలను కల్వకుర్తి డివిజన్లో జరిగే ఎస్ జి ఎఫ్ క్రీడలలో చారకొండ మండలం తరపున పాల్గొంటారని మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి డాక్య అన్నారు.ఈ కార్యక్రమానికి డివిజన్ ఎస్జిఎఫ్ యాదయ్య, కార్యదర్శి ప్రకాష్,పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కే కమలాకర్ రావు,మండల యూత్ అధ్యక్షులు ఎన్ మైపాల్ నాయక్,వరలక్ష్మి, పూర్ణచంద్,మోహన్ జగన్,ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# త్వరలో ఎస్ఎల్ బి సి హై లెవెల్ కెనాల్ 4 వ పంపు ద్వారా సాగునీటి విడుదల

**చీఫ్ ఇంజనీర్ వి.అజయ్ కుమార్**



అక్షరవిజేత నల్లగొండ ప్రతినిధి : నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి ఎస్ ఎల్ బి సి హై లెవెల్ కెనాల్ కు సంబంధించిన నాలుగవ పంపు మరమ్మతులు పూర్తయ్యాయని, 3 రోజుల్లో ఈ పంపు ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేస్తామని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ వి.అజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ప్రాజెక్టు కాలువల్లో నీరు సమృద్ధిగా వస్తుందని, అందువల్ల రైతులెవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. ముందుగా ప్రాజెక్టు కింది ఆయకట్టుదారులకు సాగునీటిని విడుదల చేస్తామని, తర్వాత చేరువులన్నింటిని నింపుతామని ఆయన స్పష్టం చేశారు.

# కాకతీయ కాలువలో ఒక వ్యక్తి గల్లంతు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలో గల కాకతీయ కాలువలో పడి వ్యక్తి గల్లంతయ్యాడు. ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం జరిగినట్లు సమాచారం. కాకతీయ ప్రధాన కాలువ మెండోరా గ్రామం వద్ద వ్యక్తి గల్లంతైన విషయం, స్థానికుల ద్వారా తెలుసుకున్న శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ అధికారులు వెంటనే కాకతీయ కాల్వ ద్వారా నీటి విడుదలను నిలిపివేశారు. కాకతీయ ప్రధాన కాలువ ద్వారా 6,800 క్యూసెక్కుల నీటిని విడుదల కొనసాగుతున్న నేపథ్యంలో వ్యక్తిగల్లంతో కావడంతో నీటి విడుదలను నిలిపి వేశారు. దీంతో గల్లంతయిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాకతీయ కాలువలో గల్వంతైన వ్యక్తి ఆచూకీ లభించిన తర్వాతనే, నీటి విడుదల ను తిరిగి ప్రారంభిస్తామని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. గల్లంతయిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది. గణేష్ నిమజ్జనం సందర్భంగా మెండోరా వద్ద ఎల్ఎండి కాల్వలో దిగి గల్లంతయినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా వ్యక్తులు నీటిలో పడి గల్లంతుకావడం ఈ 15 రోజులలో పే రెండవ వ్యక్తిగా చెప్పుకోవచ్చు.

# అధికారులూ పట్టించుకోరా?

**అక్షర విజేత, ఎర్గట్ల :** ఏర్గట్ల మండల కేంద్రానికి, తొర్తి గ్రామాల మధ్య గల రోడ్డు గత సంవత్సరం నల్ల చెరువు నీటి ప్రవాహానికి కొట్టుక పోగా అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. కానీ ఈ సంవత్సరం గత పదిహేను రోజుల క్రింద కురిసిన వర్షాలకు రోడ్డు ఎప్పటి మాదిరిగానే సగం వరకు కోతకు గురైంది. ఎదురుదురుగా వచ్చే వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. బుధవారం తొర్తి గ్రామానికి చెందిన ఒక రైతు తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పించ బోయి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్రాలీ రోడ్డు ప్రక్కన పంట పొలాల్లో బోల్తా కొట్టింది. ట్రాలీలోవ్యవసాయ కూల్డివరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇలాంటి సంఘటనలు జరిగితే తప్ప అధికారులు స్పందించరా అని గ్రామస్థులు వాపోతున్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులను పొందిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు

అక్షరవిజేత, పాపన్నపేట తెలంగాణ రాష్ట్ర శాసనసభ అధిపతి గడ్డం ప్రసాద్ రావు బుధవారం రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులు, ఆశీర్వచనాలను పొందారు. రంగంపేట మాధవానంద సరస్వతి స్వామి ఆశ్రమంలో నిర్వహించిన చాతుర్మాస దీక్ష పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు విశేష పూజలు నిర్వహించారు.అంతకుముందు ఆశ్రమానికి విచ్చేసిన స్పీకర్ ప్రసాదరావుకు అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ రావుకు పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, పాపన్నపేట మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు పుల్లన్నగారి చందన ప్రశాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి,ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శి నర్సింలు, మాజీ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అర్చకులు సాయిశర్మ, ఫణిశర్మ, సదాశివ శర్మ, సకేతన్ శర్మ, రాఘవేంద్రశర్మ, మెదక్ జిల్లా దూపదీపనైవేద్య సంఘం జిల్లా అధ్యక్షుడు సలాక రాజేశ్వర్ శర్మ, జిల్లా ప్రధానకార్యదర్శి పెమ్మ శ్యామసుందర్ శర్మ, ప్రవీణ్ శర్మ, ప్రభులింగం, అర్చకులు, తదితరులు ఉన్నారు.



# బాలల హక్కుల సమస్యలను పరిష్కరించాలంటే బాల సంఘాల బలోపేతం ఎంతో అవసరం

అక్షరవిజేత,ప్రతినిధి హైదరాబాద్ : యునిసెఫ్ బాలల సంరక్షణ ప్రోగ్రాం మేనేజర్ డేవిడ్ లెనిన్ రాజ్ అప్స స్వచ్ఛంద సంస్థ మరియు యునిసెఫ్ సహకారంతో అమీర్ పేట సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్ రీసర్చ్ సెంటర్ లో మహానగర పాలక సంస్థ ప్రభుత్వ మరియు ప్రవేట్ పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులు వాటి నిర్వహణ అంశం పై వివిధ సామజిక కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు పిల్లల పై పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు ముఖ ముఖి రౌండ్ టేబుల్ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనిఫ్ బాలల సంరక్షణ ప్రోగ్రాం అధికారి డేవిడ్ రాజ్ మాట్లాడుతూ బాల బాలికలు తన హక్కులను సాధించాలంటే తమ హక్కుల పై అవగాహన ఉండాలి ప్రతీ పాఠశాలలో మరియు బస్తీలలో బాల సంఘాలు ఏర్పరచుకొని తాము ఎదురు కొంటున్న సమస్య లను తామే పరిష్కరించుకునే విధంగా చేయడమే బాల సంఘాల ముఖ్య ఉద్దేశం అన్నారు ప్రతీ బాల సంఘాలు సమస్యలను గుర్తించి వాటిని అధికారుల ద్వారా పరిష్కారం చేయడం ద్వారా బాల సంఘాలకు ఒక్క ప్రాముఖ్యత కలుగుతుంది అన్నారు హైదరాబాద్ మహానగర పురపాలక సంస్థ లోని వివిధ బాల సంఘాలు కలిపి ఒక్క బాల హక్కుల పరిరక్షణ సంఘం ఏర్పాటు చేయాలని ఈ సంఘం ద్వారా బాల హక్కులు సమస్యలు పరిష్కరించుకోవచ్చును అన్నారు ఈ కార్యక్రమంలో అప్స సంస్థ ప్రతినిధులు మరియు ఎంవీ ఫౌండేషన్ సభ్యులు వివిధ సంస్థ ల ప్రతినిదులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు వివిధ బాల సంఘాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# మానవ అక్రమ రవాణా నిర్మూలించడం అందరి బాధ్యత

**ఎంపీడీఓ శైలజ రెడ్డి, ఏపీఎం సత్యనారాయణ, ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్ కుమార్**

అక్షర విజేత మహేశ్వరంమనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని మహేశ్వరం ఎంపీడీఓ శైలజ రెడ్డి అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మహేశ్వరం ఆధ్వర్యంలో డిఆర్డిఏ మీటింగ్ హాల్ లో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ను జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతిపెద్ద నేరం అని, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారు, ముఖ్యంగా పేద మధ్య తరగతి వారు, ఉద్యోగం, ప్రేమ పెళ్లి, సినిమా అవకాశాల పేరుతో





మోసాలకు గురి అవుతున్నారు, ప్రతి ఒక్కరు దీనిపై అవగాహనా పెంచుకొని అప్రమతంగా ఉండాలని సూచించారు. ప్రతి విల్లెజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్ తమ పరిధిలోని మహిళలకు, అమ్మాయిలకు అక్రమ రవాణా పై అవగాహనా కల్పించాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇది మానవతా దృక్పతం తో చేయాలనీ, దీని వలన చాలా మంది అమ్మాయిలు రక్షింప బడతారు. సెల్ ఫోన్ వాడుతున్న అమ్మాయిలపైన తల్లి తండ్రులు గమనిస్తూ ఉండాలి అని అన్నారు, ఏపీఎం సత్యనారాయణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా పై నిర్వహిస్తున్న ఈ శిక్షణను జిల్లా కలెక్టర్ మరియు పీడీ డిఆర్డిఏ ఆదేశాల ద్వారా ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి ఈ సామజిక సమస్యను నిర్మూలించే ఉదేశ్యం తో ఇస్తున్న ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, గ్రామాలలో అన్ని వర్గాల వారికి అవగాహనా కల్పిస్తూ అప్రమతం చేయాలనీ, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేయాలనీ అన్నారు అలాగే మన గ్రామ పరిధిలో ఉండే బలహీన వర్గాల మహిళలు అమ్మాయిల ప్రవర్తన పైన దృష్టి పెట్టాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్ సెల్ ఫోన్ మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, వీరిని రక్షించే బాధ్యత మన అందరిది అని అన్నారు.ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ సురేష్ కుమార్, మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రజ్వల సంస్థ గత 28 సంవత్సరాలనుండి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తు 28,600 మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగింది. ఈ సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ,అవార్డు గ్రహిత డాక్టర్ సునీత కృష్ణన్, సంబంధిత , ఐసిడిఎస్, డిఆర్డిఎ పోలీస్ , జ్యూడిషల్ , ఎడ్యుకేషన్,డిపార్ట్మెంట్ల ల సహకారంతో పని చేయడం జరుగుతుంది. రంగారెడ్డి జిల్లాలో అన్ని మండలాల లోని విల్లెజీ ఆర్గనైజషన్ అసిస్టెంట్స్ లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలను నిరహించేలా చేస్తూ ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను ఎలా సంప్రదించలో ఈ శిక్షణలో నేర్చుకోవడం జరుగుతుంది, శిక్షణ తో భాగంగా మానవ అక్రమ రవాణా ఎలా జరుగుతుంది, ఎవరు దీనికి గురి అవుతారు, లైంగిక వ్యాపారం లోకి వెళ్లిన అమ్మాయిల పరిస్థితులు ఎలావుంటాయి మరియు సైబర్ ట్రాఫికింగ్ (ఆన్లైన్ మోసాలు)వివరిస్తూ ప్రతి గ్రామంలో సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి,వారి ద్వారా అక్రమ రవాణా సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించాలని మరియు ప్రతి ఒక్కరు ఈ విషయాలపట్ల అప్రమతంగా ఉండాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో మండల మహిళా సంఘం అధ్యక్షురాలు కవిత, రాజేశ్వరి ఏపీవో పరిమళ మరియు ప్రజ్వల ప్రతినిధులు అనిల్ కుమార్, అంబర్ సింగ్, మితాళి రాజ్, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ కుమార్, రాజబాబు, వీరాంజనేయులు, సురేష్, యాదయ్య, సరోజ, నర్సింగరావు, మరియు మండలం లోని ఆఫీస్ బెరర్స్, విల్లెజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# కాకతీయ కాలువలో గల్లంతైన వ్యక్తి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోగల మండల కేంద్రమైన మెండోరా గ్రామానికి చెందిన ధ్యారంగుల చిన్న మారన్న, 32 సంవత్సరాలు గల వ్యక్తి కాల్వలో పడి గల్లంతయినట్లు ఆయన భార్య రాజామణి మెండోరా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ధ్యరంగుల రాజామణి ఫిర్యాదులో తన భర్త కూలి, నాలి, పనిచేస్తూ, తమ వడ్డెర కులమైన రాళ్ల కొట్టుకుంటూ, జీవితం వెళ్లదీసేవారని ఆమె తెలిపింది. ఇటీవల గత కొన్ని రోజులుగా భర్త మద్యానికి బానిస అయ్యాడని, బుధవారం పొద్దున మద్యం తాగి సుమారు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో మెండోరా గ్రామానికి అతి సమీపంలో గల కాకతీయ కాలువలో పడి గల్లంతు కావడం జరిగిందని భార్య ధ్యరంగుల రాజమణి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

# నిమజ్జనానికి భారీగా తరలివచ్చిన గణనాథులు



అక్షర విజేత, నందిపేట్ : నందిపేట్ మండలం ఉమ్మేడ గ్రామ శివారులో గంగ నదికి జిల్లా కేంద్రం నుంచి భారీగా గణనాథులు తరలివస్తున్న నేపథ్యంలో నందిపేట్ లో ఆర్మూర్ సిఐ శ్రీధర్ రెడ్డి, నందపేట్ ఎస్ఐ హరిబాబు, ట్రాఫిక్ కు ఏలాంటి అంతరాయం కల్గకుండా వారిని ముందుకు పంపుతున్నారు. ఎల్లాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా అటు గంగనది పైన కూడా ఎల్లాంటి ఇబ్బందులు రాకుండా పోలీసులు, పంచాయతీ రాజ్ శాఖ, విధ్యుత్ శాఖ, పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు.

# హాస్టల్ భవనం పై నుండి కిందకు దూకిన విద్యార్థి

**హాస్టల్ లో ఉండడం ఇష్టం లేక ఇంటర్మీడియట్ విద్యార్థి ఆత్మ హత్యయత్నం**

అక్షర విజేత మహేశ్వరం హాస్టల్ ఉండడం ఇష్టం లేక విద్యార్థి ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు హైదరాబాద్ సంతోష్ నగర్ చెందిన సిద్దు మహేశ్వరం గేటు వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్లో ఇంటర్మీడియట్ బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు బుధవారం సిద్దు హాస్టల్ మొదటి అంతస్తు పై నుండి



దూకుడంతో త్రీవ గాయాలయ్యాయి వెంటనే గమనించిన హాస్టల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు చికిత్స నిమిత్తం నగరంలో ఆసుపత్రికి తరలించారు హాస్టల్లో ఉండడం సిద్దుకు ఇష్టం లేక కుటుంబ సభ్యులు బలవంతంగా హాస్టల్లో చేర్పించడంతో సిద్దు ఆత్మహత్య చేసుకోవాలని భావించినట్టు తెలిసింది ప్రస్తుతం ప్రాణప్రాయం నుంచి బయటపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

# బిజేపి తీరు అప్రజాస్వామికం

**రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు హేయమైన చర్య.**

**డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్.**

**అక్షర విజేత ఖమ్మం :**-ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అగ్రనేత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై బిజెపి అనుసరిస్తున్న తీరు అప్రజాస్వామికం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా బిజెపి శివసేన నాయకులు చేస్తున్న ప్రకటనలు హింసను ప్రేరేపించే విధంగా ఉన్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం పాత బస్ స్టాండ్ సర్కిల్ నందు బీజేపీ నాయకుల దిష్టి బొమ్మ ను దహనం చేయడం జరిగిందని అన్నారు. ఒక ప్రజాస్వామిక వాదిగా ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ పై బిజెపి బెదిరింపులకు పాల్పడుతుందని అని అన్నారు. శివ సేన ఎంపి ఒకరు రాహుల్ గాంధీ నాలుక కోస్తే 11లక్షల రూపాయలు బహుమానం ఇస్తానని ప్రకటించగా బిజెపికి చెందిన మాజీ ఎమ్మెల్యే తన్విధర్ సింగ్ రాహుల్ గాంధీ నువు బయటికి వస్తె చంపేస్తామని మీ నానమ్మ ఇందిర గాంధీ కి పట్టిన గతే నీకు పడుతుందని బహిరంగంగా ప్రకటించారని అన్నారు. ఇంత బహిర్గత వ్యాఖ్యలు చేసినా ప్రధాని మోడీ కానీ హెూం శాఖ మంత్రి అమిత్ షా గాని ఈ విషయంలో కనీసం స్పందించకపోవడం బిజెపి హింసా రాజాకీయల గుట్టు రట్టు అయిందని విమర్శించారు. బిజేపి తీరు మారక పోతే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాహుల్ గాంధీ కి అండగా ఉండి బిజెపి అహింసా, అప్రజాస్వామిక విధానాలపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. మోడీకి, అమిత్ షా కు రాజ్యాంగంపై చిత్తశుద్ధి ఉంటే వ్యవస్థలను సజావుగా నడపాలని రాహుల్ గాంధీ పై



అనుచిత వ్యాఖ్యలను చేసిన నాయకులపై చర్యలు తీసుకొని పార్టీ నుండి బహిస్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు అనంతరం మాజి మ్మెల్సీ ,టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ కి చెందిన కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు రాహుల్ గాంధీ అతిపెద్ద టెర్రరిస్టు అని అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రజాస్వామ్య వాదిగా ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాహూల్ గాంధీ వెనుకాడరని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా, మైనారిటీ,ఓబీసీ , కిసాన్ ,సేవాదళ్ అద్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, నగర కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, పల్లెబోయిన భారతిచంద్రం, ముదుముంతల గంగరాజు యాదవ్,షేక్ అబ్బాస్ భేగ్, బాణాల లక్ష్మణ్, అనిల్,ఏలూరి అనిల్, దొడ్డా ప్రవీణ్, జహీర్ భాయ్, జాని, గడ్డికొప్పుల ఆనంద్ రావు, గజ్జి సూర్యనారాయణ, కమతం రామక్రిష్ణ, బడేమియా, నూకారపు వేంకటేశ్వరరావు, గడ్డం వెంకటయ్యా, మందపల్లి నాగమణి, ప్రతిభారెడ్డి, ఫరీద్ ఖాద్రి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం.

**..... రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**

**..... మిర్యాలగూడ పట్టణం బైపాస్ వద్ద 180 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 4 ఫ్లై ఓవర్ల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి.**

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం అయన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం బైపాస్ వద్ద 180 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నాలుగు ఫ్లై ఓవర్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అక్టోబర్ నుండి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా ఇప్పటివరకు 85 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించు కున్నారని, 500 రూపాయలకే ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ ను ఇస్తున్నామని, 200 యూనిట్లలోపు వారికి జీరో బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద రైస్ ఇండస్ట్రీస్, అలాగే వాణిజ్యపరమైన పట్టణంగా పేరొందిన మిర్యాలగూడ పట్టణం జంక్షన్ లో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు 180 కోట్ల రూపాయలతో ఫ్లై ఓవర్ల నిర్మాణాన్ని చేపట్టామని, త్వరలోనే పనులు ప్రారంభించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. 6 నెలల్లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా రెండు యూనిట్ల నుండి విద్యుత్ ఇస్తామని, ఎస్సెల్బీసీ సొరంగాన్ని రెండు సంవత్సరాలలో పూర్తి చేసి నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని మంత్రి చెప్పారు. సాగు నీటితో పాటు, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా డబుల్ రోడ్ల నిర్మాణం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పుకొచ్చారు. మిర్యాలగూడ బైపాస్ వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ కారణంగా భూమి కోల్పోతున్న బాధితులకు న్యాయపరంగా నష్టపరిహారం ఇస్తామని అన్నారు. మిర్యాలగూడ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఇటీవల పార్లమెంట్ సభ్యులు రఘువీర్ అమృత్ పథకం కింద 316 కోట్ల రూపాయలను తీసుకురావడం జరిగిందని, దీనిద్వారా తాగునీటి ట్యాంకుల తో పాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గతంలోనే మిర్యాలగూడ నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల ని తీసుకురావడం జరిగిందని, ప్రస్తుతం 10 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మంజూరు చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఆర్థిక భారం లో ఉన్నప్పటికీ ప్రజల సౌకర్యార్థం అన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, అంతేకాక గత ప్రభుత్వం చేపట్టి నిలిపివేసిన పనులను సైతం కొనసాగిస్తున్నామని తెలిపారు.



మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధికి ముందుండి చేయూతనందిస్తామని, మిర్యాలగూడ ను అగ్రభాగాన నిలిపేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు జై వీర్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్ వద్ద ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిని నివారించేందుకు 150 కోట్లతో ఫ్లై ఓవర్లు నిర్మిస్తున్నందుకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ వాణిజ్యపరంగా అత్యధిక రైస్ మిల్లులు ఉన్న మిర్యాలగూడ వంటి పట్టణంలో ఫ్లై ఓవర్ల నిర్మాణం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా కాపాడుకోవచ్చని, ఈ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని కోరారు. మిర్యాలగూడ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మిర్యాలగూడ వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని, పట్టణాన్ని రహదారుల తో పాటు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు మంత్రి సహకారంతో పాటు, ఎంపీ, ఇరిగేషన్ శాఖ మంత్రి తోడ్పాటు తీసుకొని ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ ఎన్ సీ మధుసూదన్ రెడ్డి, క్యాబ్ హైవేస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ అండ్ బి ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## 76వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి: సీపీఐ



**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకుడు దయానంద రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ మాట్లాడుతూగజ్వేల్ పట్టణంలో ఈ నెల 20వ తేదీన కోలాభిరామ్ ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవ ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైనటువంటి అమరవీరులకు నివాళులు అర్పించే కార్యక్రమానికి సిపిఐ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజేశం, శ్రీనివాస్, నరసింహారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి దృష్టి బొమ్మ దగ్ధం



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి రవ్ నీత్ వ్యాఖ్యలకు నిరసనగా ఎన్.ఎస్.యు.ఐ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్న చౌక్ వద్ద దృష్టి బొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా కార్పొరేర్ గడుగు రోహిత్, జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్ మాట్లాడుతూ నోటికి వచ్చిందల్లా మాట్లాడితే నాలుకలు చీరేస్తామని బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే, కేంద్రమంత్రి రవ్ నీత్ మిత్రపక్ష నేత రాహుల్ గాంధీపై వ్యాఖ్యలను ఖండించారు. ప్రజాస్వామయంలో విమర్శలు ప్రతి విమర్శలు ఉండాలి కానీ చౌకబారు వ్యాఖ్యాలు సరికాదన్నారు. దేశంలో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్కసుతో బీజేపీ అగ్ర నాయకులు ఇలాంటి కొంతమంది చెంచాలతో చౌకబారు వ్యాఖ్యాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ విదేశాల్లో మన దేశం గురించి వాస్తవాలు మాట్లాడినందుకు మింగుడు పడని బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ వ్యాఖ్యాలను వక్రికరించి దేశానికి, ఒక తానికి వ్యతిరేకంగా మాట్లాడారని అసత్య ప్రచారాలకు తెరలేపారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా నాయుకులు నిఖిల్ రెడ్డి, నరందీప్, రాహుల్, బన్నీ, శిరోజ రెడ్డి, కాసిఫ్ అక్రమ్, ముబషిర్, సాహిబ్, కామిల్, సుఫిన్, పాల్గొన్నారు.

## సదుపాయాలు కల్పించక పోవడం వల్లే కార్మికుడు మృతి

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**గణపతి విగ్రహాల నిమార్జన ఘాట్ల వద్ద సరైన సదుపాయాలు కల్పించకపోవడం వల్లే మున్సిపల్ కార్మికుడు మృతి చెందినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ ఆరోపించారు. కాగజ్ నగర్ పెద్దవాగు వద్ద క్రేన్ ప్రమాదంలో మృతి చెందిన మున్సిఫల్ కార్మికుడు లింగంపల్లి నగేశ్, గాయాల పాలైన మరో కార్మికుడి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనకు మున్సిపల్ చేర్మన్, కమిషనర్ బాధ్యత వహించాలన్నారు.

అక్షర విజేత

## 31వ డివిజన్ రోడ్డు మరమత్తు పనులు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని 31వ డివిజన్ ఉస్మానియా మసీద్ దగ్గర ఎంపీ అసదుద్దన్ ఓవైసి ఆదేశాల మేరకు నగర అధ్యక్షుడు షకీల్ అహ్మద్ ఫాజిల్, డిప్యూటీ మేయర్ ఇద్రీస్ ఖాన్, నగర కార్యదర్శి కో-ఆప్షన్ మెంబర్ ఎండి షాబాజ్ అహ్మద్, ఎం.ఐ.ఎం నాయకులు మునవర్ అలీ మున్సిపల్ కమిషనర్ తో కలసి కల్వర్ట్ కొరకు పనులను, రోడ్డుపై మరమత్తులను ముమ్మరం చేసారు.

## పేదలకు అన్యాయం జరగదు కేఎల్ఆర్

**పేదలకు ఇచ్చిన ఇంటి జాగాలను క్రమబద్ధీకరణ చేస్తాం**



**అక్షర విజేత మహేశ్వరం**నిరుపేదలకు నాడు ఇందిరమ్మ హయాంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలకు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,హామీ ఇచ్చారు. మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ స్థానికులు కేఎల్ఆర్, తో తుక్కుగూడ కార్యాలయంలో భేటీ అయ్యారు.

జిల్లెలగూడ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు 1986లో ఇంటి జాగాలు ఇచ్చారని... నాటి భూమి కోర్టు పరిధిలో ఉండటం వల్ల పోజిషన్ ఇవ్వలేదని కేఎల్ఆర్,దృష్టికి తెచ్చారు.గత పాలకుల చూట్టూ తిరిగినా.. న్యాయం జరగలేదని వాపోయారు.సమస్యపై స్పందించిన కే. లక్ష్మారెడ్డి... తప్పకుండా కోర్టు కేసు పూర్వాపరాలు పరిశీలించి.. న్యాయ నిపుణులతో చర్చించి పేదలను ఆదుకుంటామన్నారు.అవసరమైతే కోర్టు కేసులకు అయ్యే ఖర్చును భరిస్తానని కేఎల్ఆర్, చెప్పారు.ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ అన్యాయం జరగదని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మీర్పేట్ ప్రజాప్రతినిధులు భాస్కర్ రెడ్డి, రామచంద్రా, మదన్ పాల్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంద సురేష్ తండ్రికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, టిఆర్ఎస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకుడు డా.మంద సురేష్ తండ్రి మంద నరసింహ్మా ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి), రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు తదితరులు ఉన్నారు.



# జర్నలిస్టు సమ్మయ్య సేవలు చిరస్మరణీయం

**జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**సమ్మయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం**



**అక్షర విజేత ఖమ్మం :-** జర్నలిస్టు అబ్బుగోని సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని, జర్నలిస్టుల సంక్షేమ కోసం తన వంతు బాధ్యతగా పని చేశారని, సమ్మయ్య చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. వార్త స్టాఫ్ రిపోర్టర్ అబ్బు గోని సమ్మయ్య (48) అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందారు. ఖమ్మం ముస్తఫా నగర్ లోని సమ్మయ్య ఇంటి వద్ద జరిగిన%జూ% పెద్దకర్మ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు వార్త రీజినల్ మేనేజర్ జె. వెంకటరత్నం సూచన మేరకు ఖమ్మం వార్త బ్యూరో ఆకుతోట ఆదినారాయణ సారధ్యం ల పలువురు జర్నలిస్టులు కొంత ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మయ్య చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించి సమ్మయ్య చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ , వార్త ప్రత్యేక ప్రతినిధి మోహినిద్దీన్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, జర్నలిస్టులు టీఎస్ చక్రవర్తి, కొర కొప్పుల రాంబాబు, పిన్ని సత్యనారాయణ, కమతం శ్రీను, సాయిరాం, జీవన్ రెడ్డి, పులి శ్రీను, దిశ ఉపేందర్, మూర్తి, మురళి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**తెలంగాణ ప్రభుత్వ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ స్కీం ప్రాజెక్టు ద్వారా బుధవారం యాచారం మండలం గున్ గల్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 120 మందికి హెచ్ఐవి, ఎయిడ్స్ టి.బి పైన అవగాహన కల్పించామని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ టి.రామిరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదు అని అంటించుకునే వ్యాధి అని ముఖ్యంగా యువతీ, యువకులు పెళ్లికి ముందు వేరే వాళ్ళతో పరిచయము లేని వాళ్ళతో లైంగిక సంబంధాలు సెక్సువల్ సంబంధాలు పెట్టుకోకూడదని చెప్పారు. ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్ లో ఇబ్రహీంపట్నం, యాచారం ప్రభుత్వ ఆస్పటల్ లో ఉచితంగా రక్త పరీక్షలు చేసి హెచ్ఐవి ఉన్నది లేనిది నిర్ధారణ చేస్తాము అని చెప్పారు. కాబట్టి యువతీ యువకులు దీనిపైన అవగాహన పెంచుకోవాలని సిగ్గుపడకూడదని తెలిపారు. ఎయిడ్స్ వచ్చినంత మాత్రాన ఎవరు వెంటనే చనిపోరని వారి జీవితకాలం పొడిగించటానికి ప్రభుత్వం తరఫున మందులు ఉన్నాయనితెలిపారు.తరువాత లైంగిక వ్యాధులు, క్షయ వ్యాధి ఎలా వస్తుంది ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి ప్రాజెక్టు కోఆర్డినేటర్ రామిరెడ్డి వివరించారు.

# నేతాజీ యువజన సంఘం లో విఘ్నేశ్వరుని లడ్డు కైవసం చేసుకున్న నారం కియారా రెడ్డి దయాసాగర్ రెడ్డి



**అక్షర విజేత రాజేంద్రనగర్**రాజేంద్రనగర్ శివరాంపల్లి నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ మండపంలో ప్రతిష్టించిన గణనాధుని లడ్డును శివరాంపల్లి గ్రామానికి చెందిన నారం కీయారా రెడ్డి దయాసాగర్ రెడ్డి కైవసం చేసుకున్నారు. దయాసాగర్ రెడ్డి దంపతులను నేతాజీ యువజన సంఘం కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు, 11 రోజుల పాటు పూజలు అందుకున్న గణనాధుని మండప నిర్వాహకులు మంగళవారం నిమజ్జనానికి తరలించారు ఈ సందర్భంగా సాయంత్రం మండప ఆవరణలో నిర్వహించిన పూజా కార్యక్రమం అనంతరం లడ్డు వేలం పాటను నిర్వహించారు ఈ లడ్డు వేలం పాటలో శివరాంపల్లి లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాలుగు లక్షల 5000 వేల రూపాయలకు కీయరా దయాసాగర్ రెడ్డి లడ్డును సొంతం చేసుకున్నారు ఈ సందర్భంగా మండపనిర్వాహకులు ఘనంగా సన్మానించి లడ్డును అందజేశారు. అనంతరం గణనాథుని నిమజ్జన ఊరేగింపును నిర్వహించారు భక్తి గీతాలు పాడుతూ నూత్యాలు చేస్తూ భక్తులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి గ్రామ పెద్దలు శ్రీధర్ రెడ్డి సంఘం కమిటీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి పి మహేష్ ప్రవీణ్ కుమార్ లోకేష్ హరీష్ రెడ్డి సుజన్ రెడ్డి వినాయకుడి భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం రాజేంద్రనగర్ పత్తి కుంటలో గణనాథుని నిమజ్జనం చేశారు

# ఆ టీచర్లకు నో టైమింగ్..!

**అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆవేదన**

**ఉదయం ఎప్పుడు వస్తారో... సాయంత్రం ఎప్పుడు వెళ్తారో..?**

**స్కూల్ కి రాకుండా జీతాలు తీసుకుంటున్నారు అని ఆరోపణలు**

**స్కూల్ పిల్లలకు వచ్చిన ఆహార పదార్థాలు ఏమవుతున్నాయో అని ఆరోపణలు**

**అక్షర విజేత: తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని పాల కేంద్రం దగ్గర ఉన్న అంగన్వాడి స్కూల్ టీచర్లు ఇష్ట రాజ్యాంగ వ్యవరిస్తున్నారు అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.సమయం పాలన పట్టించుకోకుండా వారు వచ్చిందే టైం... వారు చెప్పిందే పాటం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తొర్రూర్ లోని దాదాపు 500 మీటర్ల లోపు అంగన్వాడి స్కూల్ లేనందున పాలకేంద్రం దగ్గర రెడ్డి హోటల్ పక్క సందులో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రానికి సుమారు 20 నుండి 30 మంది చిన్న పిల్లలు వచ్చేవారని పిల్లల తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు. కానీ ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటలకు హాజరై సాయంత్రం 4 గంటల వరకు వీధులు నిర్వహించాలి. కానీ ఉపాధ్యాయులు వారి ఇష్ట రాజ్యాంగ ఎప్పుడు వస్తున్నారో... ఎప్పుడు వెళ్తున్నారో తెలియకుండా రావడం వలన పిల్లల తల్లిదండ్రులు స్కూల్ కి ఏ టైం కి తీసుకురావాలో తెలియడం లేదని అందువల్లే ఈ స్కూల్ కి పిల్లలను పంపడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలోతొక్కి వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారి స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## వేలంపాటలో లడ్డు కైవసం చేసుకున్న గుండుమల్ల అఖిల్ వీరేష్

అక్షర విజేత రాజేంద్రనగర్మైలర్ దేవ్ పల్లి డివిజన్ దుర్గా నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లభోదరుని లడ్డు వేలంపాటలో గుండుమల్ల అఖిల్ వీరేష్



లడ్డును దక్కించుకున్నారు.
దుర్గా నగర్ లోని గణేష్ మండపంలో ప్రతిష్టాపించిన గణనాధుని పవిత్రంగా కాలనీ ప్రజలు నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి గణనాథుడి లడ్డును వేలం పాటలో రూ. 70.000 రూపాయలకు గుండుమల్ల అఖిల్ వీరేష్ .. కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా గుండుమల్ల వీరేష్ మాట్లాడుతూ నవరాత్రులు గణనాధుని ప్రసాదం తీసుకుంటే వ్యాపారంలో బాగా కలిసి వస్తాయని అన్ని శుభాలే జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ నవీన్ సాయి చరణ్ కైలాష్ రాకేష్ వికాస్ ముఖేష్ స్వాగత్ వినాయకుడి భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా జండా బాలాజీ జతరా



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జిల్లా కేంద్రంలోని జెండా బాలాజీ ఆలయంలో బుధవారం జాతర శోభాయామానంగా జరిగింది. ఆలయంలో ప్రతిష్టించిన జెండాను ముందుగా సిర్నాపల్లి గడిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి శోభాయాత్రగా గోల్ హనుమాన్ మీదుగా పూలాంగ్ సమీపంలో ఉన్న స్థలంలో ఉంచారు. అడుగడుగునా భక్తులు జెండాకు చక్కెర నైవేద్యం సమర్పించారు. అక్కడ వారం రోజులపాటు జెండాకు ప్రత్యేక పూజలు కొనసాగించనున్నారు. అనంతరం వంశ పారపర్యంగా కొనసాగుతున్న పూజారులు అజయ్ సంగ్వాయ్ కుటుంబ సభ్యులు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లారు. తెల్లవారు జామునుంచి భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి జండాకు చెక్కరను భక్తులు సమర్పించారు. జాతరను పురస్కరించుకొని భారీ పోలీసు బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, ఆలయ చైర్మన్ జలగం గోపాల్, ఈఓ వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లగొండ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్.

అక్షర విజేత, నల్లగొండ బ్యూరో : నల్లగొండ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. నల్లగొండ లోని ఆ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూల్చి వేయాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆ పార్టీ తరపున హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్టీ కార్యాలయం కట్టిన తర్వాత ఏ రకంగా అనుమతి ఇస్తారని హైకోర్టు ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సూటిగా ప్రశ్నించింది. కట్టకముందు అనుమతి తీసుకోవాలి కానీ కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని పిటిషనర్?ను అడిగింది. 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూల గొట్టాలని హైకోర్టు ఆదేశించింది. లక్ష రూపాయల నష్ట పరిహారం బీఆర్ఎస్ పార్టీకి చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది.

# తాళం వేసి ఉన్న ఇల్లును టార్గెట్ చేస్తున్న దొంగలు

దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

మీడియా సమావేశం నిర్వహించిన రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్



అక్షర విజేత రాజేంద్రనగర్రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ తో పాటు ఇతర పోలీస్ స్టేషన్ లో తాళం వేసి ఉన్న ఇల్లును టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను రాజేంద్రనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు వివరాలను ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ సుధాకర్, శాంసన్, శని దేవ్, అమర్జిత్ సింగ్, సురేష్ ఐదుగురు ఒక ముఠాగా ఏర్పడి వివిధ పోలీస్ స్టేషన్లో తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా డిసిపి శ్రీనివాస్ వెల్లడించారు. వీరి వద్ద నుండి 35 లక్షల విలువ చేసే సుమారు 600 గ్రాముల బంగారం, వజ్రాల ఆభరణాలు, రికవరీ చేసినట్లుగా తెలిపారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి, పేట బషీర్బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులలో వీరు నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు సుధాకర్ చెడు అలవాట్లకు బానిసై ఈజీ మనీ కోసం ఆటోమొబైల్ తాళం వేసి ఉన్న ఇల్లు పగలగొట్టి నేరాలకు పాల్పడేవాడు. సుధాకర్ సుమారు 50 కేసులలో నిందితుడిగా ఉన్నాడని, సుధాకర్ ను పలుమార్లు జ్యుడీషియల్ రిమాండ్ తరలించి, పీడి యాక్ట్ కూడా నమోదు చేసిన తన బుద్ధి మార్చుకోకుండా దొంగతనాలకు పాల్పడుతున్నట్టు పోలీసులు తెలిపారు. జైల్లో సుధాకర్ సుధాకర్ కు శాంసన్, శని దేవ్ లు స్నేహం ఏర్పడిందని జైల్లోనే వీరు దొంగతనాలకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును చేదించడంలో ప్రముఖ పాత్ర వహించిన పోలీసులను సిసిఎస్ , పోలీసులను, క్రైమ్ సిబ్బందిని డిసిపి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు...

# చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పెట్టాలి

అక్షరవిజేత,కంగ్టి :భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి ప్రజల విముక్తి చేసింది ఎర్రజెండాసాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్
చారిత్రాత్మకమైన వీర తెలంగాణ సాయుధ రైతాంగం పోరాట చరిత్రను పాటి పుస్తకాల్లో పెట్టాలని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి ప్రజలను విముక్తి చేసింది ఎర్రజెండానే, తెలంగాణ సాయుధ పోరాటమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం సాగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటంలో అమరవీరులను స్మరిస్తూ ఈరోజు కంగ్టి లో జరిగిన సిపిఎం కార్యకర్తల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ హాజరై మాట్లాడుతూ 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది అమరవీరులు నేలకొరిగారని అన్నారు. ఆ అమరవీరుల వారసత్వాన్ని ముందుకు తీసుక పోవడం కోసం సీపీఎం కృషి చేస్తుందని చెప్పారు. ఆ పోరాటానికి కమ్యూనిస్టు యోధులు నాయకత్వం వహించి తుపాకీ ఎక్కు పెట్టి పోరాడిన్నారు ఆ పోరాటం అంతా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా మట్టి మనుషులు చేసిన పోరాటమని గుర్తు చేశారు. సాయుధ పోరాటమంతా భూమి,భుక్తి, విముక్తి కోసమే చేశారని పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో ఎర్రజెండా ముద్దుబిడ్డలు కమ్యూనిస్టు కార్యకర్తలు సుమారు 4000 మంది అమరులయ్యారని 10లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని మూడువేల గ్రామాల్లో ప్రజారాజ్యాలు ఏర్పడ్డాయని చెప్పారు. విధి లేని పరిస్థితుల్లో నైజాం నవాబు



నెహ్రూ యూనియన్ సైన్యాలకు కబురు పంపి లొంగి పోయారని అన్నారు. అలాంటి వెట్టికి వ్యతిరేకంగా అనేకమంది పోరాటాలు చేయడంతో విముక్తి జరిగిందని గుర్తు చేశారు. అనంతరం యూనియన్ సైన్యాలు అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి తెలంగాణ ప్రాంతాన్ని నైజాం భారతదేశంలో విలీనం చేసిన తర్వాత సాయుధ పోరాటం ద్వారా పంపిణీ చేసిన భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత కమ్యూనిస్టులదే అని అన్నారు. నాటి పోరాటస్ఫూర్తిని నింపేందుకే కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారనిగుర్తు చేశారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తూ జరిగే ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ ఇంచార్జీ నల్లవల్లి రాజేష్ కంగ్టి మండల సిపిఎం ప్రజా సంఘాల నాయకులు సంగ్రామ్ సతీష్ పవన్ సురేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# క్రమశిక్షణ - ఉత్తమ విద్యా బోధనకు ఆదర్శం అంగన్ వాడీ కేంద్రాలు- ప్రభుత్వ పాఠశాలలు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



అక్షరవిజేత, పాపన్నపేటనాణ్యమైన పోషకాహారం, ఉత్తమ విద్యా బోధన, క్రమశిక్షణకు ప్రతిరూపాలు జిల్లాలోని అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తాయని మెదక్జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగాపాపన్నపేట మండలం ఎంకేపల్లి గ్రామంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ లను, గ్రామ పరిసరాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని, అంగన్ వాడి పిల్లల సామర్థ్యాలు స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. ఉత్తమ విద్యాబోధన అందించిన అంగన్వాడి టీచర్ ను, ఆయాను సన్మానించి అభినందించినట్లు చెప్పారు. అంగన్వాడీలో చదువుకునే పిల్లలకు అత్యుత్తమ బోధనతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ, ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.
అనంతరం గ్రామంలో పర్యటిస్తూ గ్రామాల సచ్చతలో, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సదుపాయాలు కల్పించక పోవడం వల్లే కార్మికుడు మృతి

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధిగణపతి విగ్రహాల నిమార్జన ఘాట్ల వద్ద సరైన సదుపాయాలు కల్పించకపోవడం వల్లే మున్సిపల్ కార్మికుడు మృతి చెందినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ ఆరోపించారు. కాగజ్ నగర్ పెద్దవాగు వద్ద క్రేన్ ప్రమాదంలో మృతి చెందిన మున్సిఫల్ కార్మికుడు లింగంపల్లి నగేశ్, గాయాల పాలైన మరో కార్మికుడి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనకు మున్సిపల్ చేర్మన్, కమిషనర్ బాధ్యత వహించాలన్నారు.

అక్షర విజేత

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది.

గండిని పూడ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి.

మాజీ ఎమ్మెల్యే రైతులను రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలి.

ఉనికి కోల్పోతున్నాం అన్న అక్కసుతోనే ప్రభుత్వంపై విమర్శలు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు.



అక్షరవిజేత కోదాడ. మంత్రి ఉత్తమ ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాలతో నడిగూడెం మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం వద్దా పాలేరు సమీపంలో సాగర్ ఎడమ కాలువకు గండిని పూడ్చేందుకు అధికారులు యుద్ధపాతిపదికనా రైతులకు నీరు అందించేందుకు 24 గంటలు కష్టపడి పని చేస్తుంటే కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కళ్ళు లేని కబోదిలా రైతులను రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు వెంకటరత్నం బాబు విమర్శించారు.బుధవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తో కలిసి గండి పడిన ప్రదేశం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు రోజుల్లో పనులు పూర్తి చేసి 21వ తారీకు వరకు రైతులకు సాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని రైతులు సంయమనం పాటించి సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో పంట నష్టాన్ని అంచనా వేసేందుకు మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి హెలికాప్టర్లో తిరిగి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేసి నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నారని అటువంటి వారిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కాస్త ఆలస్యం అయినా పనులు పూర్తి నాణ్యతతో చేయాలని అధికారులకు సూచించారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతును పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలే తప్ప వరదలను కూడా రాజకీయంగా వాడుకోవడం తగదన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే బొల్లం తన వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా రేయంబవళ్ళు కష్టపడుతున్న అధికారులకు శాలువా పూలదండలతో ఎర్నేని వెంకటరత్నం బాబు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, నెమ్మది దేవమని, యాతాకుల జ్యోతి, రావెల్ల కృష్ణారావు,విద్యాసాగర్ పార వెంకటేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, భాస్కరరావు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అలుగు తూము వెళ్లే పంట కాలువ అస్తవ్యస్తం

- చెత్త చెదరాలతో నిండిన కాలువ
- కొన్ని రోజుల క్రితమే రైతులు శుభ్రం చేపించిన వైనం
- కాలువ కబ్జా నీళ్లు పోలేని పరిస్థితి
- స్పందించని ఎన్ఎస్పి అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేసిన కొమరబండ సన్నకారు రైతులు



అక్షరవిజేత కోదాడ. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని పదో వార్డులో గల కొమరబండ పెద్ద చెరువు కింద పెద్ద అలుగు తూము వెళ్లే పంట కాలువ ఆస్తవ్యస్తంగా చెత్త చెదారులతో నిండి ఉందని సన్నకారు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే తూము కింద సుమారు 500 ఎకరాలకు నీరు చేరుతుందని, కొంతమంది కాలువను కబ్జా చేసి ఆక్రమించారని, ఒకప్పుడు నడుము లోతు ఉండే పంట కాలువ, ఇప్పుడు అడుగు లోతు ఉండడంతో పంట పొలాలకు నీళ్లు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ విషయాన్ని ఎన్ఎస్పి అధికారులకు చరవాణి ద్వారా సంప్రదించగా ఎన్ఎస్పి కి ఎలాంటి బడ్జెట్ లేదని, వచ్చే సంవత్సరం చేపిద్దామని అనటం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. గతంలో కాలువ వెడల్పు పొడవు 20 అడుగులు ఉండేదని, ప్రస్తుతం ఎనిమిది అడుగులు కూడా లేదని దాంతో చివరి ఆయకట్టువరకు నీరు అందక రైతులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి దళిత సన్నకారు రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో... పిడమర్తి శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు, కమల నాగేశ్వరరావు, క్రాంతి కుమార్, కమల సైదుల, బత్తుల వెంకన్న, నెమ్మది బాబు, రెడ్డబొయిన వెంకన్న, గోబి నాగేశ్వరరావు, దేవపంగు వేంకటి పాల్గొన్నారు.





# ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు.

100 బైక్లతో పెద్ద ఎత్తున ర్యాలీ.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- విరాట్ విశ్వకర్మ జయంతి, యజ్ఞ మహోత్సవం సెప్టెంబర్ 17 సందర్భంగా విరాట్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో సభ్యులందరూ మంగళవారం రోజున రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో సమావేశమై పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తదనంతరం సుమారు 100 బైక్ లతో ఇబ్రహీంపట్నంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. విరాట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కాసోజ్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు అందరూ ఐక్యమత్యంగా ఉండి ఒకే తాటిపై నడిస్తే తప్పక పురోగతి చెంది సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విరాట్ విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షుడు అందోజు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి మడుపోజు మహేష్ చారి, కార్యదర్శి రాచకొండ సుధాకర్ చారి, కోశాధికారులు తుంకోజు బాల బ్రహ్మాచారి, సాల్వోజు నాగరాజు చారి, రంగారెడ్డి జిల్లా ఐక్య సంఘం ప్రెసిడెంట్ గన్నోజు శేఖర్ ఆచారి, మండలాధ్యక్షుడు కాసోజ్ వీరాచారి, గౌరవ అధ్యక్షులు కాసోజు కోటచారి, కొల్లోజు వెంకటాచారి, ముమ్మిడి శ్రీనివాస్ చారి, సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.



## మైనార్టీ గురుకుల పాఠశాల వద్ద ఏబీవీపీ ధర్నా...




అక్షరవిజేత, దేవరకొండ రూరల్దేవరకొండ మండలం కొండభీమనపల్లిలోని మైనార్టీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు మిస్సింగ్ కావడం పట్ల బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు యల్లమల గోపీచంద్ మాట్లాడుతూ.. పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం, వేధింపుల కారణంగానే విద్యార్థులు వెళ్లిపోయారన్నారు. వెంటనే సురక్షితంగా తీసుకురావాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ను సస్పెండ్ చేయాలన్నారు.

## బిచ్య నాయక్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, నల్లగొండ రమావత్ రవీంద్ర కుమార్...



అక్షరవిజేత, దేవరకొండ రూరల్దేవరకొండ మండలం వడత్యా తండాకు చెందిన వడత్య బిచ్య నాయక్ ఇటీవల అనారోగ్యానికి గురైనారు.బుధవారం బిచ్య నాయక్ ని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని అన్నారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ రమావత్ నర్సింహ, బొడ్డు గోపాల్ గౌడ్, కేతవత్ శంకర్, మాజీ సర్పంచ్ సత్తయ్య, బొడ్డుపల్లి కృష్ణ, ఉన్నారు.

## లడ్డూను 68 వేలకు దక్కించుకున్న మాజీ ఎంపీటీసీ భరత్ రెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ గ్రామంలో నవ భారత్ యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను వేలం పాటలో బుధవారం ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఏనుగు భరత్ రెడ్డి తండ్రి ఏనుగు బుచ్చిరెడ్డి 68,000/- రూపాయలకు కైవసం చేసుకోవడం జరిగింది.

## 85 వేల రూపాయల వెండి ఆభరణములు విరాళం

అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి దేవాలయం కు సుమారు 85 వేల రూపాయల విలువైన వెండి ఆభరణములు స్వామివారికి కొండి శ్రీధర్ లతా దంపతులు వరంగల్ కు చెందిన వారు బుధవారం రోజు విరాళంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు మల్లికార్జున్ సమక్షంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు కి అందించారు.

## పోసానిపల్లి గ్రామంలో పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ

అక్షర విజేత, కొమురవెల్లి:కొమురవెల్లి మండలం లో



పోసానిపల్లి గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నా ఎన్ని విధాలు చెప్పినా ఎప్పుడు చెప్పిన మాట అప్పుడే చెవుల పెట్టకుండా గ్రామపంచాయతీ సెక్రెటరీ జావిద్ ఎనిమిదో వాడు లో రోడ్లు ఇరుక్కు ఇబ్బందులుగా ఉన్న పట్టించుకోకుండా ఎన్ని చెప్పినా కాదనకుండా మా వాడలో చెత్త బండి రాకుండా నీళ్ల ట్యాంకర్ రాకుండా రోడ్డుపైన నల్లవెయ్యడం రోడ్డుపైన రేకుల షెడ్డు చేసిన ఎప్పుడు చెప్పిన పట్టించుకోకుండా ఆఫీస్ కు పరిమితమైతున్నది చెప్పినప్పుడే చేస్తా అని 8 సంవత్సరాల నుంచి ఎప్పుడు చెప్పిన చెవునా పెట్టుకోకు పెట్టి మాటలు చెప్పుకుంటూ కాలం గడుపుతున్నది మా సమస్త మా గల్లీలో అందరం కలిసి అడిగినప్పుడు ఏదో కారణం చెప్పుకుంటూ కాలం గడుపుతున్నది ఎంపీడీవో దృష్టికి తీసుకుపోయిన పట్టించుకుంటలేదు. గ్రామపంచాయతీలో ఉంటున్నది ప్రజలను పట్టించుకోకుండా మా గల్లీలో న్యాయం చేస్తారని అధికారులను కోరుకుంటున్నాం.

## అయినాపూర్ నుండి రాంసాగర్ గ్రామానికి వెల్లె దారిలో బ్రిడ్జి నిర్మించాలని కొమ్మూరి ప్రతాపరెడ్డి కి వినతి



అక్షర విజేత, కొమురవెల్లి: జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ని అయినాపూర్ నుండి రాంసాగర్ కు వెళ్లే దారిలో వాగు మీద బ్రిడ్జి నిర్మించాలని సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన గ్రామ రైతులు కలిసి వినతి పత్రం అందించడం జరిగింది కొమ్మూరి ప్రతాపరెడ్డి వెంటనే స్పందించి బ్రిడ్జి మంజూరి కోసం పంచాయతీరాజ్ మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జిని మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయినాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లం బాలయ్య, కాయిత మోహన్ రెడ్డి, కైత శ్రీనాథ్ రెడ్డి, దండు నర్సింలు, టీచర్ నర్సింలు, ఏర్పుల కృష్ణ, ఏర్పుల కనకయ్య, కొమ్ము రాములు, కొమ్ము యాదయ్య, భక్తి రాందాస్, బొమ్మకంటి స్వామి, రైతులు పాల్గొన్నారు.

## సదుపాయాలు కల్పించక పోవడం వల్లే కార్మికుడు మృతి

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధిగణపతి విగ్రహాల నిమార్జన ఘాట్ల వద్ద సరైన సదుపాయాలు కల్పించకపోవడం వల్లే మున్సిపల్ కార్మికుడు మృతి చెందినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ ఆరోపించారు. కాగజ్ నగర్ పెద్దవాగు వద్ద క్రేన్ ప్రమాదంలో మృతి చెందిన మున్సిఫల్ కార్మికుడు లింగంపల్లి నగేశ్, గాయాల పాలైన మరో కార్మికుడి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనకు మున్సిపల్ చేర్మన్, కమిషనర్ బాధ్యత వహించాలన్నారు.



# రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సమావేశం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలపాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు.

బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాను ఈ నెల 13వ తేదీన ప్రచురించడం జరిగిందని, ఓటర్ ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు, అదే విధంగా మార్పులు ఏమైన ఉంటే తెలుపుటకు ఈ రోజు జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ నెల 19వ తేదీ గురువారం మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 19వ తేదీన జరిగే మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో తమ అభ్యంతరాలను అందజేయవచ్చని అన్నారు. ఈ నెల 26న అభ్యంతరాలను డిస్పోజ్ చేయడం, ఈ నెల 28న ఫైనల్ ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నివసించని వారి పేర్లు, వివాహం చేసుకొని వెళ్ళిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లను



తొలగించాలని, ఒకే కుటుంబంలో ఉండే వారి పేర్లను ఒకే వార్డులో ఉండేలా జాబితా తయారు చేయాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరడం జరిగినది. అందుకు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, మీరు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని ఫైనల్ ఓటర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, భారతీయ జనతా పార్టీ నుండి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, జిల్లా నాయకులు బోసుపల్లి ప్రతాప్, దొండ రమణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుండి నిట్టూ జగదీష్, సిపిఎం నుండి పగడాల యాదయ్య, బి.సామేల్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల రాష్ట్ర సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ.

**సెప్టెంబర్ 25న జరిగే మత్స్యకారుల రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలి.**

**మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో మత్స్యకారుల రాష్ట్ర సదస్సు గోడ పత్రిక ను మత్స్య మహిళా సోసైటి సభ్యులు ఆవిష్కరించారు. చెరువులు, కుంటలను కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడి, మత్స్య వృత్తి రక్షణ, ఉపాది జీవిత భద్రత కల్పించాలని సెప్టెంబర్ 25 న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఎన్ ఆర్ గార్డెన్ లో జరుగుతున్న సందర్భంగా గోడ పత్రిక ను బుధవారం ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో శివాలయం గల్లిలో మత్స్య మహిళా సోసైటి అధ్వర్యంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా, జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్ మత్స్యకార నాయకులతో కలిసి ఆవిష్కరణ చేసారు. అనంతరం మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ మత్స్యకారుల రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వాకిటి శ్రీహరి ముదిరాజ్, మక్తల్ శాసనసభ్యులు ముఠా గోపాల్, ముషిరాబాద్ శాసనసభ్యులు మత్స్య శాఖ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ముదిరాజ్ సొసైటీ కో ఆపరేటివ్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మత్స్య కార సంఘాల జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. సెప్టెంబర్ 25న పోరాటాల పురిటిగడ్డ ఇబ్రహీంపట్నంలో ఎన్ ఆర్ గార్డెన్ లో జరిగే మత్స్యకారుల రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా



మత్స్యకారులు మన వృత్తి పనిముట్లు వలలు, తెప్పలు, వల పందిరిలతో ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్ నుండి ఎన్ ఆర్ గార్డెన్ వరకు జరిగే మత్స్యకారుల ర్యాలీలో ప్రతి మత్స్యకార సోదరి సోదారులు హాలో మత్స్యకార చలో ఇబ్రహీంపట్నం అనే నినాదంతో అధిక సంఖ్యలో తరలివచ్చి మన మత్స్యకారులు ఐక్యత చాటలనికోరారు. ఈ కార్యక్రమంలో గంగ పుత్ర సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గుంటి బాబు, ఇబ్రహీంపట్నం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపిటీసి బోల్ల సీతయ్య, శేరిగూడ మత్స్య సొసైటీ అధ్యక్షులు దుస వెంకటేష్, ఇబ్రహీంపట్నం మత్స్య సొసైటీ కార్యదర్శి గుంటి బీమ్ రావు, మత్స్య మహిళా సోసైటి అధ్యక్షురాలు సొప్పరి మంగమ్మ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చనమోని రఘువేందర్, వై.భాస్కర్, పొన్నల బిక్షపతి, సొప్పరి రవికుమార్, పవన్, కుమార్, ఈశ్వరమ్మ, ఎస్ మంగమ్మ, బాలమ్మ, మణెమ్మ కళమ్మ, జంగమ్మ,డి.సుగుణమ్మ, జయమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీలో అన్ని సదుపాయాల కల్పనను కృషిచేస్తా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి జర్నలిస్ట్ కాలనీకి చెందిన జర్నలిస్టులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఇప్పటికే జర్నలిస్టు కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి సరఫరా వంటి వసతులను కల్పించామని, రాబోయే రోజుల్లో కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణము, పిల్లల పార్కు, చెర్ల ఎల్లమ్మ దేవాలయానికి రోడ్డు వంటి అభివృద్ధి పనులను చేపట్టి జర్నలిస్ట్ కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆస్కాని మారుతి



సాగర్, జర్నలిస్టులు లాలయ్య, దేవేందర్, కృష్ణారావు, మారుతి కుమార్, గోవిందరావు, గణేష్, రమేష్, శ్రీనివాసరావు, జగదీష్ గుప్త, మల్లికార్జున్, జీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మగుట్టలో వేలం పాట

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని ఎల్లమ్మగుట్ట బ్యాంక్ కాలనీ శ్రీశ్రీశ్రీ గణేష్ మండలి సభ్యుల ఆద్వర్యంలో లడ్డు వేలం పాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లడ్డు వేలం పాట 1.31.111 రుపాయలకు కాపర్తి సాయి కృష్ణ కైవసం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు బి.శశిధర్ రెడ్డి, గోరిశెట్టి సంజయ్, యోగానంద్ రెడ్డి, సంతోష్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, యశ్వంత్ కుమార్, రవి చరణ్ రెడ్డి, సంజయ్,



మండలి సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలి సభ్యులు సాయికేతన్ షిండే చంద్ర, సూర్యచంద్ర రెడ్డి, కస్తూరి పరమేశ్వర్ కళ్యాణ్ రావు పాల్గొన్నారు.

# గ్రామాలలో నిరంతరం పారిశుధ్యం మెరుగు పరుస్తూ పరిశుభ్రంగా ఉంచాలి

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్**



**అక్షరవిజేత, తరిగొప్పుల / జనగామ :** తరిగొప్పుల మండల కేంద్రంలో స్వచ్ఛతాహి సేవ- 2024 కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లోని పిల్లలతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. విద్యార్థిని విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వభావ స్వచ్ఛత - సంస్కార స్వచ్ఛత లను పక్షోత్సవాలుగా చేపడుతున్నందున గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టి అవగాహన కల్పించా లన్నారు. పాఠశాల పిల్లలకు స్వచ్ఛతాహి కార్యక్రమాలపై వ్యాసరచన, చిత్రలేఖనంతో పాటు వక్తృత్వ పోటీలను నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. తడి, పొడి చెత్త సేకరణపై పంచాయతీ సెక్రటరీని అడిగి తెలుసుకున్నారు. చెత్త వేస్తున్న ప్రదేశాలను గమనించాలని చెత్త చెదారం వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో దేవేందర్, ఎంపిఓ మాలతి, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు, దేవేందర్, పంచాయతీ సెక్రటరీ భాగ్య , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

# యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దు

**బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు**

**తాత్కాలిక ఆనందం కొరకు నిండు జీవితాన్ని కోల్పోవద్దు**

**చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి**

**మర్రిముచ్చల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించిన కొమురవెల్లి ఎస్ఐ రాజు**



**అక్షర విజేత, కొమురవెల్లి:** ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని, కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని, ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని, ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించాలని, మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని, అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని, ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చోరవ చూపిస్తోందని, ఇందులో భాగంగా సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడ్కెనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలు పాల్పడుతున్నా వారిని పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని, ఎవరైన మత్తు పదార్థాలు అమ్మినా, సేవించినా డయల్ 100, సిద్ధిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. పెద్దఎత్తున గంజాయి సమచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని, గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్, అధ్యాపకులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

---

# : రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

**అమ్మవారికి జల బిందెలతో అభిషేకం**

**రంగ రంగ వైభవంగా అమ్మవారి కళ్యాణోత్సవం**

**కల్లుగీత కార్మిక సహకార సంఘం ఆధ్వర్యంలో**



**అక్షర విజేత ఖమ్మం:-** అర్బన్ పరిధిలోని బల్లేపల్లి (పాండురంగాపురం) కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కమిటీ నేతృత్వంలో రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గత కొంతకాలంగా ఇక్కడ విగ్రహాలను ప్రతిష్టించాలని కల్లుగీత కార్మిక సంఘం నిర్ణయం మేరకు అమ్మవారి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కమిటీ ఏర్పడి ఎల్లమ్మ తల్లికి గుడిని నిర్మించారు. కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా బోడపట్ల నాగేశ్వరరావు, చిర్రా రాంబాబు, కోశాధికారి బత్తిని ఉపేందర్, గౌరవాధ్యక్షులు తీగల వెంకటేశ్వర్లు, పోతగాని వెంకన్న, అనంతు వెంకటాద్రి, కట్టెకోల వెంకన్న, ఆర్థిక సహకారం అందించిన బత్తిన వెంకన్న, కమిటీ సభ్యులు జిల్లెల్ల నవీన్, వీరన్న, పోలంపల్లి వెంకన్న, మాచర్ల మహేందర్ ల నేతృత్వంలో అహర్నిశలు శ్రమించి ఈ నిర్మాణంలో ఏర్పడ్డ ఎన్నో అడ్డంకులను అధిగమించి అమ్మవారి కార్యక్రమాన్ని తలపెట్టి గౌడ కులస్తులు భక్తులు ఏకతాటిపై ముందుకు కదిలారు. ఈ కార్యక్రమాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం మామిడి ఆకుల తోరణాలు కట్టారు ఆ తర్వాత పుట్ట బంగారం తెచ్చారు. బుధవారం ఉదయం పూజారి అంజయ్య నేతృత్వంలో ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా ప్రతి ఇంటికి ఒక జలబిందెతో మహిళలు జలబిందెలతో అమ్మవారి గుడి వద్దకు వచ్చి రేణుక ఎల్లమ్మ తల్లి పోతురాజుల విగ్రహాలకు జలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారి పోతురాజుల విగ్రహాలను నవధాన్యాలు, నవరత్నాలతో ప్రతిష్టించారు. ఆ తర్వాత మహిళా భక్తులు బోనాలు తెచ్చి పటం వేశారు. అనంతరం అమ్మవారికి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ వారు ఏర్పాటు చేశారు. బల్లేపల్లి పాండురంగాపురం పరిసర ప్రాంతాల భక్తులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమానికి హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కత్తి నెహ్రూ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్ లు హాజరై అమ్మవారి సేవలో తరించారు.

---

# ఘనంగా బంజారా యూత్ అసోసియేషన్ నిమజ్జన ం

**2,60000 వేలకు లడ్డును దక్కించుకున్న కొర్ర జగదీష్ నాయక్**



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డు గాగిల్లాపూర్ తండా లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బంజారా యూత్ అసోసియేషన్ వారి గణనాధుడి నిమజ్జన వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గణపతి లడ్డులను 2,60000 లక్షలకు పాట వేశారు. ఈ పాటలో లడ్డును కౌన్సిలర్ శంకర్ నాయక్ తనయుడు జగదీశ్ నాయక్ దక్కించుకొగా, అనంతరం బంజారా యూత్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి లడ్డులను అందజేశారు. ఈ నిమజ్జనం వేడుకల్లో చిన్నారులు, యూత్ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తదనంతరం సూరారం చెరువులో గణేశుని నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ వేడుకల్లో బంజారా యూత్ సభ్యులు, బస్తీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# మోడీ దిష్టిబొమ్మా దగ్ధం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ ఏఐసీసీ అగ్రనేత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై గత కొద్ది రోజులుగా బిజెపి మరియు శివసేన నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించి అలాగే టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వారి ఆదేశాల మేరకు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నిరసనను తెలియజేసిన. టిపిసిసి రాష్ట్ర ప్రధాన, కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్ , రషీద్ భాయ్ , కృష్ణ గౌడ్ , లాల్ మహమ్మద్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సదుపాయాలు కల్పించక పోవడం వల్లే కార్మికుడు మృతి

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** గణపతి విగ్రహాల నిమార్జన ఘాట్ల వద్ద సరైన సదుపాయాలు కల్పించకపోవడం వల్లే మున్సిపల్ కార్మికుడు మృతి చెందినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ ఆరోపించారు. కాగజ్ నగర్ పెద్దవాగు వద్ద క్రేన్ ప్రమాదంలో మృతి చెందిన మున్సిఫల్ కార్మికుడు లింగంపల్లి నగేశ్, గాయాల పాలైన మరో కార్మికుడి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనకు మున్సిపల్ చేర్మన్, కమిషనర్ బాధ్యత వహించాలన్నారు.



అక్షర విజేత

# నేడు టేస్టీ తెలంగాణ ట్రీట్స్ వంటల పోటీలు



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** టేస్టీ తెలంగాణ ట్రీట్స్ నిజామాబాద్ వంటల పోటీలను ఈ నెల 19న నిర్వహిస్తున్నమని జిల్లాలోని మహిళలను, యువతులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంలో ఏర్పాటు చేశామని ఇన్ఫినిటీ కళాశాల హొటల్ మేనేజ్మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్ ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ రత్నాకర్ పేడూరి అన్నారు. బుధవారం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నుంచి 32 సంవత్సరాల యువతులకు వంటల పోటీలు తెలంగాణ ఛెఫ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టేస్టీ తెలంగాణ ట్రీట్స్ నిజామాబాద్-2024 వంటల పోటీల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. జిల్లాలోని ఫుడ్ ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు వంటలు చేసి పేరు సంపాదించాలని, వంటలు చేసి మెప్పించాలని సమయం కోసం వేచి చూస్తున్న వారి కోసమే ఈ కార్యక్రమం అని అన్నారు. పోటీలో పాల్గొనే వారికి ఉచిత ఎంట్రీ ఉంటుందని, వారు చేసే వంటకాల సామగ్రి తెచ్చుకోవాలని అన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించనున్నామని, వారిని హైదారబాద్ లో జరిగే ఫైనల్ పోటీలకు పంపనున్నామని, సెలబ్రెటీ చెఫ్స్ గా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బెస్ట్ ఛెఫ్స్ హాజరుకానున్నారని అన్నారు. ఇతర వివరాలకు నేరుగా ఇన్ఫినిటీ హొటల్ మేనేజ్ మెంట్ కళాశాలలో గాని, మొబైల్ నెం.8106182233 కు సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ఫ్యాషన్ డిజైనింగ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ మాధురి, అక్షర పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతుల కోరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం

**గుంతల మయంగా నెమలిగూడ తండా రోడ్డు**

**అక్షరవిజేత,చారకొండ:** జేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నెమలిగుట్ట తండా నుండి దొంగల గుట్ట తండా వరకు రోడ్డుపై కాలువ నీరు చేరడంతో రోడ్డు కంకర తేలి గుంతల మయంగా మారి,ఇరువైపులా చెట్ల పొదలు



రోడ్డుకు ఇరువైపులా చెట్ల పొదలు పెరిగిరాకపోకలకుఇబ్బందిగాఉందని,అదేవిధంగా నెమలిగుట్ట తండా నుండి జేపల్లి వరకు ఇటీవల కూర్చున్న వర్షాలకు బీటీ రోడ్డు కంకర తేలి రవాణా చేయడానికి ఇబ్బందిగా మారాయని సమస్య పరిష్కారం కొరకు బుధవారం కల్వకుర్తి శాసనసభ్యులు కాసిరెడ్డి నారాయణరెడ్డి కి జేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ నాయకులు కే పవన్ నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కిషన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎడమ కాలువ గండ్లను పూడ్చి రైతులకు సాగునీరు అందించాలి

**కోదాడ నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ**

- 18 రోజులైనా స్పందించని రాష్ట్ర ప్రభుత్వం
- ఇసుక మేట వేసిన ప్రతి ఒక్క ఎకరానికి 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి 25 వేలు
- బావి పూడికకు 50 వేలు
- మోటారుకు 50 వేలు చొప్పున ఇవ్వాలి.
- కోదాడ ఆర్టీవో నదిపత్రం అందించిన బిజెపి నేతలు



**అక్షరవిజేత కోదాడ.** ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన వచ్చిన వరదలకు పంట కాలువలు, చెరువుకట్టలు,రహదారులు,పడిన గండ్ల నేటికీ 18 రోజులైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం గర్హనీయమని సూర్యాపేట జిల్లా కోదాడ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా బుధవారం ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ధర్నాను నిర్వహించి ఆర్డీవో సూర్యనారాయణకు మెమోరాండంను అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ...సాగర్ కాల్వకు పడిన గండ్లను వెంటనే పూడ్చివేసి రైతులకు సాగునీరును అందించాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలను సమగ్రంగా సర్వే చేయడం లేదనీ,వరదల వలన బూడిన బావులు,బోర్లు కొట్టుకుపోయిన మోటార్లను కూడా నష్టంకిందపరిగనించాలనీ తెలిపారు.రైతు భరోసాను వెంటనే రైతులకు అందించాలనీ అన్నారు.రైతు రుణమాఫీ నిబంధనలుసడలించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేయాలనీ అన్నారు.ఇసుక మేట వేసిన ప్రతి ఒక్క ఎకరాకు రూ.50,000, పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు 25000, వ్యవసాయ బావి పూడికకు 50 వేలు, బోరుకు పాతికవేలు, మోటారుకు 50 వేలు చెల్లించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది అని అన్నారు.

కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలువోలు చిట్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, కో కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నల్లగొండ పార్లమెంట్ కన్వినర్, సోషల్ మీడియా పార్లమెంట్ కన్వినర్ శ్రీ వంగవీటి శ్రీనివాసరావు, అనంతగిరి మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు యడ్లపల్లి రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్కూరు శ్రీనివాసరావు మండల అధ్యక్షులు భద్రంరాజు కృష్ణప్రసాద్, ఏలేటి వేంకటేశ్వర రెడ్డి లు ,మల్లెబోయిన వెంకటేష్ యాదవ్,జెల్లా జనార్ధన్, జెల్లా నరసింహారావు, సైదులు, సాయి కృష్ణ , పందు సాహెబ్, దాసు ,శెట్టి కిరణ్ కుమార్, భూమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గమ్యగోచరంగా నిట్టూ వెణుగోపాల్ రావు రాజకీయ భవిష్యత్

**-పార్లమెంట్ ఎన్నికల సమయంలో వాడుకొని వదిలేసిన బీజేపీ**

**-బహిష్కరణ చేసిన బీఆర్ఎస్ పార్టీ**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బీఆర్ఎస్ బహిష్కృత నేత నిట్టూ వేణుగోపాల్ రావు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చేసిన ప్రయత్నాలు ఒక కొలిక్కికి రాకపోవడంతో ఆయన రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైంది. ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిట్టూ వేణుగోపాల్ రావుతో పాటు మరో 4 గురిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిట్టూ వేణుగోపాల్ రావును కాంగ్రెస్ అధిష్టానం నిరాకరించడంతో కుడిదిలో పడ్డ ఎలుక అన్నచందంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి అసెంబ్లీ నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోటీ చేయగా, ఇంచార్జిగా కొండల్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమయంలో నిట్టూ వేణు గోపాల్ రావు తన అనుచరులతో కలిసి అప్పటి కాంగ్రెస్ ఇంచార్జిగా ఉన్న రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డిని అడ్డుకొని దాడికి యత్నించారు. కామారెడ్డి మున్సిపాలిటీ, నిజాంసాగర్ చౌరస్తా వద్ద అడ్డుకుని కొండల్ రెడ్డిపై దాడికి యత్నించిన ఘటనపై కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ గా తీసుకోంది. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని నిట్టూ వేణు గోపాల్ చేసిన ప్రయత్నంకు



అధిష్టానం అడ్డుకట్ట వేసింది. దీంతో నిట్టూ కాంగ్రెస్ కు రావాలని ఆశలపై నీళ్లు చెల్లినట్లయింది. మరోవైపు మంత్రి పదవి రెసులో ఉన్న షబ్బీర్ అలీ సైతం నిట్టూ రాకను వ్యతిరేకించినట్లు తెలుస్తుంది. దీనికి ప్రధాన కారణం గతంలో కొండల్ రెడ్డిపై దాడికి యత్నించిన ఘటనే కారణంగా ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో జహిరబాద్ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ కు మద్దతిచ్చిన నిట్టూ వర్గంకు బీజేపీ పార్టీ సైతం షాక్ ఇచ్చింది. బీజేపీ పార్టీలో తనతోపాటు కొందరు కౌన్సిలర్లు చెరెందుకు చేసిన ప్రయత్నాలను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సైతం అడ్డుకున్నారు. ఇటు బీఆర్ఎస్ పార్టీ బహిష్కరణ చేయగా, అటు కాంగ్రెస్ పార్టీ నిట్టూను రాకుండా అడ్డుకున్న పరిస్థితి ఏర్పడింది. దీంతో నిట్టూ వేణుగోపాల్ రావు రాజకీయ భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. మరి ఏ పార్టీలోకి వెళ్తారో అని పెద్ద చర్చ జరుగుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలి

**మహిళా సంఘాలకు ప్రశంసా పత్రాలు పంపిణీ**

**డి.ఆర్.డి.ఓ.సిహెచ్ శ్రీనివాసరావు**

**అక్షరవిజేత,పాపన్నపేట**

మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని మెదక్ జిల్లా డిఆర్డిఓ సిహెచ్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో 16 వ సర్వ సభ్య సమావేశం అధ్యక్షురాలు యస్.భవాని అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలోముఖ్య అతిథిగా డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, ప్రతి మహిళ నెలకు కనీసం 20 వేల నుండి 30 వేల ఆదాయాన్ని సంపాదించేలా కృషి చేయాలన్నారు. 2023- 24 ఆర్థిక సంవత్సరం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ సంఘాల కు పిడి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో గత సంవత్సరం లో మండల సమాఖ్య సాధించిన ప్రగతి నివేదికలు సభకు సమర్పించారు. ప్రస్తుత సంవత్సరం ఇప్పటి వరకు జరిగిన ప్రగతి అలాగే రాబోయే సంవత్సరం చేపట్టబోయే కార్యక్రమాలు " నా మొక్క నా భాధ్యత" గా స్వయం సహాయక సంఘాల మహిళా లు ప్రతి ఒక్కరు ఒక్క మొక్క నాటి దాన్ని వచ్చే మూడు సంవత్సరాలు కాపాడి సమాజానికి ఇవ్వాలని డి ఆర్ డి ఓ సూచించారు.




ఈ కార్యక్రమానికి మండల ఎంపిడిఓ విష్ణువర్ధన్ రెడ్డి, తహసీల్దార్ సతీష్ కుమార్, జిల్లా డి. పి. యం - కెనడి, సీసీ లు యాదయ్య, ఏపీఎం సాయిలు, శివరంజని, రాజు చోటేమియా, 37 గ్రామ పంచాయతీల సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సంక్షేమ వసతి గృహాల పనితీరు మెరుగుపడాలి

-హాస్టళ్ల నిర్వహణ తీరుపై సంక్షేమ అధికారులతో సమీక్ష

-నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

-ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల పనితీరు మెరుగుపడేలా సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు హితవు పలికారు. విద్యా వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారా విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణ తీరుతెన్నులపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. హాస్టళ్లలో నెలకొని ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని, గడిచిన మూడు సంవత్సరాల నుండి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో సాధించిన ఉత్తీర్ణత గురించి ఒక్కో హాస్టల్ వారీగా వివరాలు ఆరా తీశారు. ఇటీవలే జిల్లా ఉన్నతాధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు తదితరులు హాస్టళ్లను తనిఖీ చేసిన సందర్భంగా గమనించిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ, వాటిని చక్కదిద్దుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాల్సిన గురుతర బాధ్యత సంక్షేమ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకునేలా విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలన్నారు. కేవలం సగటు ఉత్తీర్ణతతోనే సరిపెట్టుకోకుండా, ప్రతి విద్యార్థి మెరిట్ సాధించేలా చొరవ చూపాలని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండే చక్కటి ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఉపయోగకరంగా, సౌకర్యవంతంగా ఉండే బ్రాండెడ్ వస్తువులనే వినియోగించాలన్నారు. ప్రతి వసతి గృహంలో సరిపడా తాగునీరు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్ లు అందుబాటులో ఉండాలని, టాయిలెట్స్, వాష్ ఏరియా పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా మౌలిక సదుపాయాల కొరత నెలకొని ఉంటే, ప్రభుత్వ పరంగా సౌకర్యాల కల్పనకు తాము చొరవ చూపుతామని, విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన బోధన అందేలా సంక్షేమ అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రైవేట్ బడులతో పోలిస్తే ప్రభుత్వ విద్యా సంస్థలలో పనిచేసే అధ్యాపకులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు ఎక్కువ ప్రతిభ కలిగి ఉంటారని, తదనుగుణంగా విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దేందుకు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పిల్లలకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యా బోధన, సరైన వసతి సదుపాయాలు అందుబాటులో ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. తనతో పాటు జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఎక్కడైనా నిర్వహణపరంగా లోపాలు వెల్లడైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది సైతం తలెత్తకుండా సమర్ధవంతంగా వసతి గృహాలను నిర్వహించాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థులకు అందించే భోజనం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యమైన సరుకులు, కూరగాయలను వినియోగించాలని హితవు పలికారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలతో ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యాధికారిని సంప్రదించి చికిత్స చేయించాలని, పై అధికారులకు సమాచారం తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి హాస్టల్ లో ఎల్లవేళలా అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ జరపాలని, రాత్రి వేళల్లోనూ తప్పనిసరిగా హాస్టల్ లోనే ఉండాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కళాశాలల పనితీరును క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, ఈ సందర్భంగా ఎక్కడైనా లోటుపాట్లు జరిగినట్లు తేలితే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంస్థల ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, సంక్షేమ శాఖల అధికారులు, ఆర్.సీ.ఓలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు

# సంజీవ్ కుమార్ కుటుంబానికి టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగుల సంఘం చేయూత.

..... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు అందజేత.



**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగుల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ కుమార్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. కాగా మృతుడు సంజీవ్ కుమార్ నల్లగొండ కు చెందిన వ్యక్తి. అతని కుటుంబానికి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగులంతా అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఉద్యోగులంతా కలిసి తమ వేతనం ద్వారా మొత్తం రూ.5 లక్షల రూపాయలు పోగు చేశారు. బుధవారం హైదరాబాదులో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చేతుల మీదుగా సంజీవ్ కుమార్ కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ యొక్క కుమారునికి ఎంప్లాయిమెంట్ గురించి మాట్లాడడంతో పాటు పేస్కేల్ అంశాన్ని ఉద్యోగులంతా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి ఈనెల 21న వారిని సెక్రటేరియట్ లో కలవాలని సూచించారు. పే స్కేల్ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కాగా అనారోగ్యంతో మృతి చెందిన సంజీవ్ కుమార్ కుటుంబానికి ఉద్యోగులంతా కలిసి అండగా నిలిచి 5 లక్షల రూపాయలు అందజేయడం ఎంతో అభినందనీయం అన్నారు మంత్రి. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మాజీ అధ్యక్షులు ఏడుదొడ్ల వెంకట్రామ్ రెడ్డి, టీజీఓ మాజీ అధ్యక్షులు గోన మోహన్ రావు, ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లింగయ్య, కో-చైర్మన్ అంజి రెడ్డి, విజయకుమార్, వెంకటరామిరెడ్డి నరసింహా చారి, శ్రీనివాసరావు, జగన్, కృష్ణ, రేణుక తో పాటు అన్ని జిల్లాల అధ్యక్షులు మరియు వంద మంది ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# స్పీకర్ ను సత్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**అక్షరవిజేత, పాపన్నపేట** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాదరావు కు బుధవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెమోంటో అందజేేసి ఘనంగా సత్కరించారు. రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఆశ్రమంలో చాతుర్మాస దీక్ష సందర్భంగా స్పీకర్ ప్రసాదరావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఆశ్రమానికి విచ్చేసిన స్పీకర్ ప్రసాదరావుకు అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

# ఓటర్ల జాబితాపై ఎంపీడీఓ కు ఫిర్యాదు



**అక్షర విజేత, చండూరు :** చండూరు మండలం పుల్లెంల గ్రామపంచాయతీ కార్యాలయంలో సెప్టెంబర్ 13న విడుదల చేసిన గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాలో గ్రామంలోని పూర్తి ఓటర్ల సంఖ్య 2411 మంది. కాగా వార్డుల వారీ జాబితాలో ఒక్కక్క వార్డులో ఒక విధంగా పూర్తి ఓటర్ల సంఖ్యను పొందుపరిచారు. పుల్లెంల గ్రామంలో 10 వార్డులు ఉండగా అన్ని వార్డుల్లో సమానంగా ఓటర్లను పొందు పరచాలని కోరుతూ ఆ గ్రామం యువత బుధవారం చండూర్ మండల పంచాయతీ అధికారికి ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత పిన్నింటి నరేందర్ రెడ్డి, ఉయ్యాల సత్యనారాయణ, పెసర్ల హరీష్, ముక్కాముల రాజు, పెసర్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో పడి యువత భవిష్యత్తు కోల్పోకండి

డ్రగ్స్ రహిత సమాజానికి పాటుపడదాం

మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం

సీఐ ప్రకాష్ గౌడ్




**అక్షరవిజేత చొప్పదండి:**చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామం ఆదర్శ పాఠశాలలో చొప్పదండి ప్రకాష్ గౌడ్ ఎస్సై అనూష విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేశారు ఈ సందర్భంగా సిఐ ప్రకాష్ గౌడ్ విద్యార్థులతో మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని మత్తు పదార్థాలకు బానిసలు అయితే జరిగే చెడు ముఖ్యంగా కుటుంబాలు విచ్ఛిన్నం ఆర్థికంగా నష్టపోవడం సమాజంలో చిన్న చూపు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడతారని తెలియజేశారు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రయోజనాలపై కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ ఎస్సై అనూష రుక్మాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధాకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బాలుర వసతి గృహాము, హాస్టల్‌తనఖీ

**అక్షరవిజేత,కంగ్టి :** తనఖీ లో భాగంగా విద్యార్థుల కు మెనూ ప్రకారం అందిస్తున్న భోజన వివరాలు అలాగే, అందిస్తున్న నోట్ బుక్ లు, తరగతులా వారిగా అడిగి తెలుసుకున్నారు..అయన మాట్లాడు తు మారుమూల ప్రాంతం లో ఉన్నటువంటి హాస్టల్ ను ప్రతేక శ్రద్ధా చూవించాలని, వెనుక బడిన విద్యార్థులకు అన్యాయం చేయరాడని, వారికీ మెనూ ప్రకారం భోజనం పెట్టి, విద్యను అందించాలని సూచించారు ..అలాగే విద్యర్థు లు ప్రతి ఒక్కరు మంచిగా చదువు కొని మన హాస్టల్,అలాగే మండలం పేరును జిల్లా స్థాయిలో లో ఉంచుకోవాలని, తెలిపారు, వసతి గృహ లలో చెత్త, చెదారం, ఉండకుండా, దోమల వలన రోగాలు వచ్చే ప్రమాదం ఉంటదని,తెలిపారు, హాస్టల్ లో ఉన్న రికార్డ్ ను తనకి నిర్వహించరు

## మహాసభలను జయప్రదం చేయండి



అక్షర విజేత ఖమ్మం :-ఏఐటియుసి అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి నాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కార్మికులకు పిలుపునిచ్చారు. గిరిప్రసాద్ భవన్లో బుధవారం మూడవ రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్లను ఏఐటియుసి నాయకులతో కలిసి -ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ 1950లోనే ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న మోటార్ ఆటో కార్మికుల కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో సంఘాన్ని పెట్టి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. -సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం ఏఐటియుసి నిరంతరం పోరాడుతుందని ప్రసాద్ -తెలిపారు. రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు రవాణా కార్మికుల సమస్యలు పరిష్కారం జరగడం కోసం ప్రత్యేక కార్యాచరణ పోరాట కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు ఈనెల 21, 22 తేదీలలో కొత్తగూడెంలో రాష్ట్ర మహాసభలను ౹నిర్వహించనున్నట్లు ప్రసాద్ తెలిపారు. ఈ మహాసభలలో మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్నసమస్యలను చర్చించి పరిష్కార -మార్గ ఎజెండాను రూపొందించడం జరుగుతుందని ప్రసాద్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి -శింగు నర్సింహారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ. తోట రామాంజనేయులు, కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జాకీరుద్దీన్, పేరబోయిన మోహన్రావు, నాయకులు రావుల శ్రీనివాస్, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కానిస్టేబుల్ మరణం పట్ల సంతాపం

అక్షర విజేత గద్వాల్ టౌన్జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిదిలోని కేటీ దొడ్డి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న మహిళ కానిస్టేబుల్ కుమారి శ్రావణి నాగార్జున సాగర్ దగ్గర రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం పట్ల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు,



ఐపీఎస్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.పోలీస్ స్టేషన్ లో ఎంతో బాధ్యత తో రిసెప్షన్ విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళ కానిస్టేబుల్ అనుకోనివిధంగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం ఎంతో బాధ కలిగించిందని, జిల్లా పోలీసు వ్యవస్థకు మహిళ కానిస్టేబుల్ శ్రావణి లేని లోటు తీరనిదని, బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని జిల్లా ఎస్పీ తెలియజేశారు. బాధిత కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటూ పోలీసు వ్యవస్థ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

## ఇన్స్టంట్ టాయిలెట్స్ ప్రారంభించిన డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారు

అక్షర విజేత ఖమ్మం :-ఖమ్మం నగరంలో స్థానిక 37వ డివిజన్ లోని బాలికల పాఠశాలలో విద్యార్థునుల సౌకర్యార్థం సుమారు అయిదు లక్షల యాభై వేల రూపాయలతో మూడు ఇన్స్టంట్ మరుగు దొడ్లను నేస్లీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా , డిఇఓ సోమశేఖర్ శర్మ , నేస్లీ కార్పొరేట్ అఫైర్స్ మేనేజర్ వసీం అహ్మద్ , నేస్లీ ఇండియా మేనేజర్ జాకీర్ హుస్సేన్ , ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు వరలక్ష్మి , శశికళ , పారిజాత తదితరులు పాల్గొన్నారు .

# బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

అక్షర విజేత గజ్వేల్ :ములుగు వివేకానంద హై స్కూల్, మరియు అనాజీపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు , కుకునూరు పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ వర్గల్ కస్తూర్బా స్కూల్, లలో,గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ జూనియర్ కాలేజ్ విద్యార్థినిలకు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం గురించి ములుగు ఎస్ఐ విజయ్ కుమార్,రాయపోల్ ఎస్ఐ రఘుపతి కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్,గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, విద్యార్థినీ విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మరియు వాల్ పోస్టర్ను కూడా రిలీజ్ చేశారు .తాత్కాలిక ఆనందం కొరకు నిండు జీవితాన్ని కోల్పోవద్దుచదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి అని విద్యార్థిని విద్యార్థులకు సూచిచారు.ఈ సందర్భంగా పై ఇరువురు ఎస్ఐలు మాట్లాడుతూయువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని, కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని, ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని, ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు
ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించాలని, మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో



పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని, అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని, ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చోరవ చూపిస్తోందని, ఇందులో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడ్కైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలు పాల్పడుతున్నా వారిని పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని, ఎవరైన మత్తు పదార్థాలు అమ్మినా, సేవించినా డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. పెద్దఎత్తున గంజాయి సమచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని, గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సాధించలేనిది అంటూ ఏమీ అన్నది నిజం చేసినా కాట కుమారస్వామి

అక్షర విజేత చెన్నారావుపేటఒక సాధారణ పౌరుడు తలచుకుంటే సాధించలేనిదంటూ అంటూ ఏమీ లేదు సహకార సంఘం చెన్నారావుపేట తనిఖీ డేటు ఖరారురాష్ట్ర సహకార సంఘంజిల్లా కలెక్టర్,జిల్లా సహకార సంఘం , నుండి తేదీ ఖరారు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన కాట కుమారస్వామి, సహకార సంఘంపై తనిఖీకి సమాచార హక్కు చట్టం నుండి రాష్ట్ర సహకార సంఘం, జిల్లా కలెక్టర్, జిల్లా సహకార సంఘాలను, కోరారు, అందుకు వారు తనిఖీకి డేట్ :25/09/2024, ఆదేశాలను అందజేశారు తేదీ 18/9/2024 నాడు డిస్టిక్ కోపరేటివ్ ఆఫీస్ తనిఖీ తేదీ సహకార సంఘం చెన్నారావుపేట తనిఖీ తేదీ 25/9/2024 నాడు తనిఖీ తేదీ నిర్వహించడం, ఫైల్స్ తనిఖీ బుక్స్ అంశాలు 1)రాష్ట్ర రైతు రుణమాఫీ డబ్బులు ఎంత వచ్చాయి వాటి తాలూకా బిల్లు తనిఖీలు ఉండవలసిందిగా కోరడమైనది.2 )రైతులకు రుణాలు ఇవ్వడం మరియు రైతులకు కేటాయించారు రుణాల జాబితా తనిఖీ భాగంలో ఉండవలసిన ఫైల్స్. 3 )శీతల గిడ్డంగుల కోసం మీరు తీసుకున్న స్థలాలు కేటాయించిన నిధులు పూర్తి తనిఖీ భాగంలో. 4)సహకార సంఘాల నుండి వాహనాలు ఇచ్చిన జాబితా దానికి సమయంలో ఉంచగలరు.5) మీ కార్యాలంపై ఆడిట్ అధికారులు చేసిన ఫైల్స్ అన్ని తనిఖీ సమయంలో .6 )ఆరవ అంశం10




సంవత్సరాల రైతుల వాటర్ తన నిధుల గురించి పై స్థానిక లో ఉంచగలరు.7 )రైతుల నుండి వడ్లు మొక్కజొన్నలు కొన్ననాటి నుండి ఆదాయ వనరుల గురించి కేటాయించిన ఆదాయం వివరాలు ప్రభుత్వ కార్యాలయంలో 17 అంశాల ఫైల్స్ బుక్కులు తనిఖీలు మీ కార్యాలయం ప్రభుత్వ సబ్సిడీ మరియు రైతు రుణమాఫీ యొక్క లావాదేవా నిధుల గురించి తెలపగలరు అని తనిఖీలు అంశాలు కోరిన కాటా కుమారస్వామి ఒక సామాన్యుడు బ్రహ్మోత్సవం సమాచార హక్కు చట్టం అని మరోసారి అవగాహనగా ప్రజలకు తెలియజేస్తూ, ఈ సందర్భంగా అంబేద్కర్ ని గుర్తు చేసుకోవడం జరిగింది

# ఇస్రో పంపిన ప్రతిపాదలకు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర

**చంద్రయాన్-4 మిషన్, గగన్యాన్, వీనస్ ఆర్బిటర్ మిషన్, ఎన్జీఎల్వి వాహకనౌక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్**

న్యూ డిల్లీ సెప్టెంబర్ 18భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థకు కేంద్రం శుభవార్త చెప్పింది. ఇస్రో పంపిన ప్రతిపాదలకు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. చంద్రయాన్-4 మిషన్, గగన్యాన్, వీనస్ ఆర్బిటర్ మిషన్, ఎన్జీఎల్వి వాహకనౌక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు నిధులు సైతం కేటాయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. కేబినెట్ చంద్రయాన్-4 మిషన్కు ఆమోదం తెలిపిందని చెప్పారు. ఈ ప్రాజెక్టులు చంద్రుడి నుంచి రాళ్లు, మట్టిని భూమిపైకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఇస్రో 2026 నాటికి చేపట్టాలని భావిస్తున్నది. రెండు దశల్లో చంద్రయాన్-4 మిషన్ను నిర్వహిస్తుంది.రెండుదశల్లో భాగాలను నింగిలోకి పంపి.. ఆ తర్వాత స్పేస్లోనే కనెక్ట్ చేయనున్నారు. ల్యాండర్ను ఇస్రో నిర్మిస్తుండగా.. రోవర్ను జపాన్లో సిద్ధం చేస్తున్నారు. మిషన్లో భాగంగా చంద్రుడిపై మట్టి నమూనాలను సేకరించి.. తిరిగి భూమిపైకి చేరుకుంటుంది. ప్రాజెక్టు విజయవంతమైతే అంతరిక్షంలోనే స్పేస్ షటిల్ను



రూపొందించిన దేశంగా భారత్ చరిత్ర లిఖించనున్నది. ఇక భారత్ గగన్ యాన్ ప్రాజెక్టును సైతం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నది. ఇందులో భాగంగా వ్యోమగాములను నింగిలోకి పంపేందుకు ప్లాన్ చేస్తున్నది. ఇందు కోసం వ్యోమగాములను సైతం ఎంపిక చేసిన శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే. దాంతో పాటు వీనస్ ఆర్బిటర్ మిషన్కు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భూమికి దగ్గరలో ఉన్న వీనస్పై అధ్యయనం చేయనున్నది. ఇందులో వీనస్ వాతావరణంపై పరిశోధనలు జరుపనున్నది. అలాగే, తర్వాతి తరం లాంచ్ వెహికల్కు సైతం కేబినెట్ ఆమోదం తెలిపింది. తక్కువ భూకక్ష్యలో 30 టన్నుల పేలోడ్ను ప్రవేశపెట్టడం దీని లక్ష్యం.